# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

నిజం News — Voice of Truth

నిజం న్యూస్ ఛానల్లో పని చేయడానికి రిపోర్టర్లు కావలెను. 9848581888

సూర్యాపేట | శనివారం | 22-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 30 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### గోదారి గట్టు మీద రామచిలుకవే..

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్ మీడియాలో ఈ పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది.

## సీఎం రేవంత్‌తో నాబార్డ్ చైర్మన్ భేటీ..



- తెలంగాణ అభివద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ
- ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలి
- మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలి
- కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలి

హైదరాబాద్,మార్చి21(నిజం చెపుతాం) : కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డితో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ అధికారులు భేటీ అయ్యారు. సీఎం కు శాలువాతో సత్కరించారు. ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణా లు, మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చైర్మన్‌ను కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధా నం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని సీఎం కోరారు. కొత్త జిల్లాల్లో డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డ్ చైర్మన్ ప్రతిపాదించారుఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చి 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు.

## ఆర్థిక క్రమశిక్షణ లేకుండా గత ప్రభుత్వం అప్పులు తెచ్చింది

### బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.16.70 లక్షల కోట్లు ఖర్చు చేసింది...

- లక్షల కోట్లు ఖర్చు చేసి బీఆర్ఎస్ ఏం నిర్మించిందని ప్రశ్న
- లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయిందన్న ఉప ముఖ్యమంత్రి



హైదరాబాద్,మార్చి21(నిజం చెపుతాం) ) తెలంగాణలో గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 16.70 లక్షల కోట్ల నిధులు ఖర్చు చేశారని, అయితే ఆ మొత్తంతో ఏం నిర్మించారో, ఏం సాధించారో చెప్పాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆయన ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షల కోట్లు ఎందుకు ఖర్చు చేశారో చెప్పాలని నిలదీశారు.

## రోడ్లు లేక మా జిల్లాలో పిల్లనిచ్చే పరిస్థితి లేదు

- తెలంగాణ శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆసక్తికర సంభాషణ
- రోడ్ల నిర్మాణం అశంపై మంత్రి కోమటిరెడ్డి, హరీశ్‌రావు మధ్య డైలాగ్ వార్
- బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రమంతటా రోడ్లు వేశామన్న మాజీ మంత్రి
- మా వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక అబ్బాయిలకు పిల్లనిచ్చే పరిస్థితి కూడా లేదన్న స్పీకర్
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కౌంటర్‌కు సభలో కొద్దిసేపు నవ్వులు



హైదరాబాద్,మార్చి21(నిజం చెపుతాం) తెలంగాణ శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ చేసిన వ్యాఖ్యలు నవ్వులు పూయించాయి. రోడ్ల నిర్మాణం అంశంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మధ్య గట్టి చర్చ జరిగింది. .

## ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు..

- ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో అగ్నిప్రమాదం
- మంటలు ఆర్పేందుకు వెళ్లిన అగ్నిమాపక సిబ్బందికి కనిపించిన నోట్ల కట్టలు
- అలహాబాద్ హైకోర్టుకు న్యాయమూర్తి వర్మ బదిలీ
- కొలీజియం సీరియస్ చర్యలకు సిఫార్సు
- సుప్రీంకోర్టు విచారణకు అవకాశం



హైదరాబాద్,మార్చి21(నిజం చెపుతాం) ) ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో జరిగిన అగ్నిప్రమాదం తర్వాత భారీ మొత్తంలో నగదు లభ్యం కావడం కలకలం రేపింది. దీంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను వేరే హైకోర్టుకు బదిలీ చేయాలని నిర్ణయించింది.

## నియామకాలపై దుష్ప్రచారం చేయవద్దు

- బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుందన్న హరీశ్ రావు
- నిరుద్యోగుల ఆశలపై భట్టి విక్రమార్క బకెట్ల కొద్ది నీళ్లు చల్లారని విమర్శ

**వంటంతా అయ్యాక గంటె తిప్పినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉంది- బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు**



హైదరాబాద్,మార్చి21(నిజం చెపుతాం) వంటంతా అయ్యాక గంటె తిప్పినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఉందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటోందని విమర్శించారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి పదిహేను నెలల అవుతున్నా ఆ ఉద్యోగాలు ఎక్కడ అని ప్రశ్నించారు. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసిందని విమర్శించారు. ఈ ఏడాదైనా ఉద్యోగాలు ఇస్తారని ఎదురుచూసిన వారి ఆశలపై భట్టి విక్రమార్క బకెట్ల కొద్ది నీళ్లు చల్లారని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు అశోక్‌నగర్ చుట్టూ ప్రదక్షిణ చేశారని ధ్వజమెత్తారు.

## తెలంగాణలో వడగండ్ల వానలు..



- పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన
- పలు ప్రాంతాల్లో తడిసిన ధాన్యం
- మామిడి తోటల్లో రాలిన పూత, కాయలు
- పలు జిల్లాల్లో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది

హైదరాబాద్,మార్చి21(నిజం చెపుతాం) తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాల జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. ఈ వర్షానికి పలు ప్రాంతాల్లో వరి ధాన్యం తడిసి ముద్దయింది. పలుచోట్ల మామిడి తోటల్లో పూత, పిందెలు నేలరాలాయి. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో భారీగా వడగండ్ల వాన కురిసింది.తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగండ్ల వాన కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ముందే హెచ్చరించింది. రానున్న రోజుల్లో కూడా పలు జిల్లాల్లో వడగండ్ల వాన కురిసే అవకాశముంది. రేపు మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడా వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఖర్చు రూ. 258కోట్లు

- రాజ్యసభలో ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చుపై ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రశ్న
- బదులిచ్చిన విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా
- 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రధాని 38 విదేశీ పర్యటనలు
- వీటికి రూ. 258కోట్లు ఖర్చయినట్లు వెల్లడి



న్యూఢిల్లీమార్చి21 ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల ఖర్చును కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చును తెలపాలని కోరగా విదేశాంగ శాఖ బదులిచ్చింది. గత మూడు సంవత్సరాలుగా ప్రధానమంత్రి విదేశీ పర్యటనల ఏర్పాట్లపై భారత రాయబార కార్యాలయాలు చేసిన మొత్తం ఖర్చును, హోటల్ ఏర్పాట్లు, కమ్యూనిటీ రిసెప్షన్లు, రవాణా, ఇతర ఖర్చుల వివరాలను ఆయన అడిగారు.ఖర్గే అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా సమాధానం ఇచ్చారు. 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లగా రూ. 258కోట్లు ఖర్చయినట్లు తెలిపారు. ఇందులో అత్యధికంగా 2023 జూన్‌లో జరిగిన అమెరికా పర్యటనకు రూ.22కోట్లు ఖర్చు అయినట్లు వెల్లడించారు. అదే 2024 సెప్టెంబర్ లో యూఎస్ పర్యటనకు రూ.15.33కోట్లు ఖర్చయిందన్నారు.

## కర్ణాటక అసెంబ్లీలో 'హనీ ట్రాప్' రగడ...



కర్ణాటక అసెంబ్లో హనీ ట్రాప్ దుమారం రేగింది. మంత్రులు సహా అనేకమంది హనీ ట్రాప్ లో చిక్కుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో హనీ ట్రాప్ అంశాన్ని లేవనెత్తారు. పలు సీడీలను ప్రదర్శిస్తూ, అసెంబ్లీ సమావేశాలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. హనీ ట్రాప్ అంశంలో నిగ్గు తేల్చాలంటూ సభలో నినాదాలు చేశారు. సీబీఐ దర్యాప్తు కోసం డిమాండ్ చేశారు.ఓ దశలో కాగితాలు చించి విసిరేసిన బీజేపీ ఎమ్మెల్యేలు అదే ఊపులో స్పీకర్ పోడియంను చుట్టుముట్టారు. బీజేపీ ఎమ్మెల్యేల తీరుపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. హనీ ట్రాప్ నిజమే అని తేలితే, అందులో ప్రమేయం ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరినీ రక్షించే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని సిద్ధరామయ్య ఉద్ఘాటించారు. అటు, హనీ ట్రాప్ కలకలం చెలరేగడంతో రాష్ట్ర హోంమంత్రి జి.పరమేశ్వర ఉన్నతస్థాయి కమిటీ విచారణకు హామీ ఇచ్చారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం




తిరుమల, మార్చి21,(నిజం చెపుతాం) సీఎం చంద్రబాబు నాయుడు తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు వెంగమాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల నిర్మాణాలను తలపెడుతున్నాం. మాధవ సేవ కోసమే ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పగడ్బందీగా ఖర్చు చేస్తాం. వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం" అని చంద్రబాబు అన్నారు.

# డిగ్రీ, పీజీ కోర్సుల్లో దూరవిద్యలో ప్రవేశాలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నోటిఫికేషన్ జారీ...

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (గుంటూరు జిల్లా): గుంటూరు లోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యూ) సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ నుంచి దూర విద్య ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. 2025 - 26 విద్యా సంవత్సరానికి సెమిస్టర్ విధానంలో వివిధ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 31వ తేదీతో ముగియనుందని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ), డెబ్ (డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో) అనుమతితో యూజీ, పీజీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.కోర్సుల వివరాలు: పీజీ ఆర్ట్స్ లో 11 కోర్సులు, యూజీ ఆర్ట్స్ విభాగంలో 9 కోర్సులు, పీజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, యూజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, లైబ్రరీ ప్రోగ్రామ్స్ 2 కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. పీజీ సైన్స్ విభాగంలో ఎమ్మెస్సీ బొటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషనల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎంసీఏ తదితర 11 సైన్స్ కోర్సుల లో ప్రవేశం పొందే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని వెంకటేశ్వర్లు చెప్పారు.కోర్సుల కాల వ్యవధి, విద్యా అర్హతలు, ఫీజులు తదితర వివరాలను %షఘఘ.ఖఅబఎనవ.ఆఅటశీ% వెబ్ సైట్ నుంచి, లేదంటే ఫోన్ నంబర్స్ 98484 77441, 0863-2346323 సంప్రదించవచ్చుని డైరెక్టర్ తెలిపారు.

**- 23న ఎంబీఏ, ఎంసీఏ ఎంట్రెన్స్ పరీక్ష...**

మరోవైపు 2025 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. దీని ద్వారా రెండేళ్ల కాలపరిమితితో ఉండే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇందుకు సంబంధించిన వివరాలను దూర విద్య కేంద్రం డైరెక్టర్ వెల్లడించారు. ఈనెల 23న ప్రవేశ పరీక్ష.. ఈనెల 23వ తేదీ (ఆదివారం) రాష్ట్ర వ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఎంట్రెన్స్ ఎగ్జామ్ కు దరఖాస్తులు చేయని అభ్యర్థులు నేరుగా టెన్త్ క్లాస్, డిగ్రీ ప్రొవిజినల్, మార్కుల జాబితా అభ్యర్థి ఫోటో తోపాటు సాధారణ ఫీజు రూ. 500 చెల్లించి హాజరుకావొచ్చని తెలిపారు. సంబంధిత ప్రవేశ పరీక్ష ఫలితాలను ఈనెల 25వ తేదీన సాయంత్రం విడుదల చేస్తారన్నారు. మొత్తం 7 పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష జరుగుతుందని, సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు), ఆదిత్య డిగ్రీ కాలేజ్ (కాకినాడ), ఎంఎస్ఆర్ఎస్ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ (విశాఖపట్నం), గీతం డిగ్రీ కాలేజ్ (ఒంగోలు), గేట్ డిగ్రీ కాలేజ్ (తిరుపతి), శ్రీ విజయ దుర్గ డిగ్రీ కాలేజ్ (కర్నూలు), శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ (అనంతపురం) కేంద్రాలు ఉన్నాయన్నారు. ఏపీ ఐసెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఈ కోర్సుల్లో అడ్మిషన్లను పొందవచ్చు అని తెలిపారు. ప్రత్యేకంగా ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీస విద్యార్హతలు కలిగి ఉండాలని, రెండేళ్ల వ్యవధి ఎంబీఏ జనరల్ కోర్సులకు ఏదైనా సబ్జెక్టులో డిగ్రీ కలిగి ఉండాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డిగ్రీలో 45 శాతం, మిగిలిన వారికి 50 శాతం ఉత్తీర్ణత శాతం కలిగి ఉండాలన్నారు. ఎంబీఏ జనరల్‌లో ఫైనాన్స్, మార్కెటింగ్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ మేనేజ్మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ట్రావెల్ టూరిజం మేనేజ్మెంట్, బిజినెస్ ఎనాలిటిక్స్, ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్మెంట్ మొత్తం 8 స్పెషలైజేషన్స్ ఉన్నాయని, అందులో రెండిటిని మాత్రమే ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఎంసీఏ కోర్సులకు పది తర్వాత ఇంటర్, డిగ్రీ లేదా ఇంజనీరింగ్, డిప్లొమా తర్వాత డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, ఎంసీఏ కోర్సులకు డిగ్రీలో తప్పనిసరిగా మ్యాథ్స్ చదివి ఉండాలని, దూర విద్యలో మ్యాథ్స్ డిగ్రీ చదివిన వారిని కూడా అర్హులుగా గుర్తిస్తారన్నారు. డిగ్రీలో మ్యాథ్స్ చదవని విద్యార్థులు ఇంటర్‌లోనైనా మ్యాథ్స్ సబ్జెక్టును చదివి ఉండాలి అని ఆయన వెల్లడించారు. ఉమ్మడి ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వర్సిటీ దూరవిద్య అధికార వెబ్‌సైట్ %షఘఘ.ఖఅబఎనవ.ఆఅటశీ% నుంచి హాల్ టికెట్లను, ర్యాంక్ కార్డులు పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్య కేంద్రం %షఘఘ.ఖఅబఎనవ.ఆఅటశీ% అధికారిక వెబ్ సైట్ లో చూడొచ్చని, లేదా 98484 77441, 0863-2346323 నెంబర్లను సంప్రదించవచ్చని డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు తెలిపారు.




## శ్రీ చిట్టి పిల్లారయ్యను దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం,మార్చి 21,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం బుట్టాయి పేటలో వేంచేసియున్న శ్రీ చిట్టి పిల్లారయ్యా స్వామివారిని శుక్రవారం రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లురవీంద్ర దర్శించుకున్నారు.దేవస్థానంలో శత చండీ యాగ సహిత శ్రీ మహారుద్రయాగం నిర్వహిస్తున్నారు.దీనిని పురస్కరించుకొని మంత్రి కొల్లురవీంద్ర పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.దేవస్థానం ప్రధాన అర్చకులు ఘంట శాల మురళీ మోహన శర్మ ఆలయ సాంప్రదాయం ప్రకారం మంత్రికి స్వాగతం పలికారు.అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు అందచేసారు.మంత్రి కొల్లు రవీంద్ర వెంట టిడిపి నాయకులు మోటమర్రి వెంకట బాబా ప్రసాద్,గోకుల శివ,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు తో ప్రజా చైతన్య యాత్ర....



కర్నూలు జిల్లా పిఠాపురం నిజం బ్యూరో( రామరాజు) మార్చి 21 :సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా 29వ వార్డు చిట్టిబ్ది తోట రజక వీధి లో పార్టీ బృందం పరిశీలన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి రాజు మాట్లాడుతూ పిఠాపురం మున్సిపల్ అధికారులకు చాలాసార్లు వరి పంటలు పండేందుకు పైనుంచి విడుదల చేసినప్పుడు ఇక్కడ చిట్టిబ్ది తోట రామ కోవెల వద్ద రోడ్డు పైకి నీరు ప్రవహించడంతో డ్రైనేజీ లో ఉన్న మురికి నీరు బయటకు వచ్చి ఈ వీధిలో నివసించే ఇల్లులు ముందు నిలిచిపోవడంతో ఇక్కడ ప్రజలు రాకపోకలు చాలా అంతరాయం కలుగుతూ ఇబ్బందికరంగా తయారవుతుందని అధికారులు వచ్చి చూసి వెళ్లడం తప్ప డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా నిర్మించకపోవడం దిగువ ప్రాంతానికి ఈ డ్రైనేజీ వ్యవస్థను తరలించకపోవడంతో ప్రజలు ఈ వార్డులో నివసించేవారు చాలా ఇబ్బంది పడుతున్నారని మురికి నీరు నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఇక్కడ నివసించే ప్రజలు నుంచి వినతులు సమస్యలను ఇక్కడ కోళ్ల ఫారం ఉండడంతో ఇక్కడ వచ్చే దుర్గంధం చాలా కంపు కొడుతుందని ఈ బృందానికి తెలియజేశారు , వెంటనే అధికారులు పరిశీలన చేసి ఇక్కడ నివసించే ప్రజలు కు మెరుగైన సౌకర్యం డ్రైనేజీ అభివృద్ధి పై చర్యలు చేపట్టాలని మీడియా ముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎంమండల కన్వీనర్ కే, చిన్న, విశ్వనాథం, వీరబాబు, నాగేశ్వరరావు, రాజేష్, సూర్యనారాయణ, నందీశ్వర రావు, డి ,సత్యనారాయణ ,శ్రీను ,వై.రాజు, తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు ఒకే విధంగా వర్తింప చేయాలి

**- సంక్షేమ బోర్డు పున ప్రారంభానికై మార్చి 28న చలో ఢిల్లీ.**



కాకినాడ,మార్చి 21 (నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కాకినాడలో స్థానిక కరణం గారి సెంటర్ వద్ద మార్చి 28న ఢిల్లీలో భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలోజరగనున్న మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఏపీ బిల్డింగ్%ఉ% కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు . ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో భవన మరియు నిర్మాణ 36 రకాల రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు ఒకే విధంగా వర్తింప చేయాలని ప్రసాద్ అన్నారు. ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు ఒక్కొక్క విధంగా అమలు చేస్తున్నారని, తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా నే సంక్షేమ బోర్డు పథకాలు అమలు అమలు చేస్తున్నారని,సెస్ ద్వారా వసూలు చేసిన నిధులు భవన నిర్మాణ కార్మికుల కే ఖర్చు చేస్తున్నారని, కానీ ఆంధ్ర రాష్ట్రంలో గత ప్రభుత్వము సంక్షేమ బోర్డు నిధులు పూర్తిగాదుర్వినియోగించారని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే సంక్షేమ బోర్డును పున ప్రారంభిస్తామని చెప్పి అధికారం చేపడం వెనకడుగు వేస్తున్నారని, డిప్యూటీ సీఎం కే .పవన్ కళ్యాణ్ గారు సంక్షేమ బోర్డుకు కోటి రూపాయలు తన సొంత నిధులు జమ చేస్తానని, భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటానని, కార్మికులకు హామీలు ఇచ్చి ఎనిమిది నెలల గడుస్తున్న ఇంతవరకు అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక శాఖ మంత్రి సంక్షేమ బోర్డు అమలు చేస్తామని, కార్మికులకు మంచి రోజులు ఉన్నాయని చెప్పి కార్మికులను మోసగించారని, ఆయన మాటల్లో నమ్మకత్వం లేదని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా సంక్షేమ బోర్డును పున ప్రారంభించి సంక్షేమ బోర్డు ద్వారా కోల్పోయిన పథకాలు యాక్సిడెంట్, సాధారణ మరణం, డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్, హాస్పటలైజేషన్, శాశ్వత అంగవైకల్యం తదితర పథకాలు యథావిధిగా కొనసాగించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వాడుకున్న సంక్షేమ బోర్డు నిధులు బోర్డుకి జమ చేయాలని, సంక్షేమ బోర్డు నిధులు ఏ ప్రభుత్వం దుర్వినియోగించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. మార్చి 28వ తేదీన చలో ఢిల్లీ కు భవన నిర్మాణ కార్మికులకు తరలిరావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటర్లు, తాపీ మేస్త్రిలు వడ్రంగి మేస్త్రిలు, ఎలక్ట్రీషన్లు, తాపీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## అదరణ-3 పథకమునకు సంబంధించిన కుల వృత్తి సంఘాలతో సమావేశం



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 21 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం: బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు అదరణ %-% 3 పథకము యొక్క కార్యక్రమమునకు సంబంధించిన కుల వృత్తి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎంపీడీవో మీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయా వృత్తి దారులకు ఆధునిక పనిముట్లు నాణ్యతా పరంగా మంచి కంపెనీలు మరియుఏజెన్సీల ద్వారా అందించుటకు ఆయా వృత్తిదారులకు ఏ పనిముట్లు కావలయునో మరియు పంపిణీ దారుల సమాచారం సేకరించుటకు సమావేశం ఏర్పాటు చేయడమైనది తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డి.రత్న కుమార్,సీనియర్ సహాయకులు కె.మంగరాజు మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు

# కళ్యాణ మండపాలు వద్ద పార్కింగ్ కరువు

**- పట్టించుకోని అధికారులు**
**- అవస్థలు పడుతున్న ప్రజలు**



మచిలీపట్నం,మార్చి 21,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం ప్రజలు ఒక సామాజిక సమస్యను ఎదుర్కొంటున్నారు.అదేమిటంటే,కళ్యాణ మండపాలు వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు.మండపాలు వద్ద ట్రాఫిక్ సమస్యలు ఏమిటి అని ఆశ్చర్యపోకండి.ఇక్కడే వుంది అసలు సమస్య. మచిలీపట్నంలో ఉన్న కళ్యాణ మండపాల్లో ఎక్కువశాతం ప్రధాన రహదారులు వెంబడి వున్నాయి.చాలావరకు దశాబ్దాల క్రితం నిర్మించబడినవే. వీటిలో కొన్ని పాత వాటిని ఆధునీకరించి కాలానుగుణమైన మార్పులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు.అంతవరకు బాగుంది.కానీ పట్టణంలో ఉన్న ఎక్కువశాతం మండపాలకు వాహనాలు నిలపటానికి కావలసిన స్థలం లేకపోవటం.ప్రభుత్వ నిబంధనల గురించి పక్కన పెడితే ,పెళ్లి చూడటానికి వచ్చే అతిథులు మండపం వద్ద తమ వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడటం ఇక్కడ సర్వ సాధారణం.ఎందుకంటే కళ్యాణ మండపాలకు తగిన స్థలాలు లేకపోవటం విశేషం.కొన్నిటికి వున్నా కూడా అది ఏమాత్రం సరిపోదు.చాలా వరకు అరకొర పార్కింగ్ స్థలాలు ఉన్న మండపాలే.పెళ్ళిళ్ళు వున్నాయంటే చుట్టు ప్రక్కల ప్రాంతం వాళ్ళకు నరకమే.కళ్యాణ మండ వచ్చే ఆహుతులు ఎక్కువపడితే అక్కడ తమ వాహనాలు పెట్టి వెళ్ళిపోతున్నారని వాపోతున్నారు.పెళ్లిళ్లకు ద్విచక్రవాహనాలు పెద్ద సంఖ్యలో రావటం పరిపాటి అలాగే కార్లల్లో సైతం వచ్చే వారి సంఖ్య నేడు తక్కువ ఏమి లేదు . అరడజను కార్లు వచ్చి మండపం దగ్గర పార్కింగ్ చేస్తే చాలు రోడ్డు చాలా వరకు మూసుకు పోతుంది.అలాంటిది కాస్త పెద్ద సంఖ్యలో కార్లు వస్తే పరిస్థితి ఏమిటో ఎవరికైనా ఇట్టే అర్థ మవుతుంది.పెళ్లిళ్ల సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు అంతా ఇంతా కాదు .పెళ్లి కార్యక్రమం ప్రారంభం నుండి,ముగింపు వరకు ఈ తలనొప్పి తప్పటం లేదని ప్రజలు వాపోతున్నారు సంవత్సరాల తరబడి ఇదే తంతు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .పార్కింగ్ స్థలాలు చూపించకుండా కళ్యాణ మండపాలకు కార్పొరేషన్ అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇందులో వాస్తవం లేకపోలేదు .కళ్యాణమండపాలకు స్థలాలు వున్నాయా అంటే ప్రశ్నార్థకమే . మరి ఈ సమస్యకు పరిష్కారం ఏమిటని ప్రశ్నిస్తే సమాధానం వినిపించదు .ఎందుకంటే పట్టించుకోవలసిన కార్పొరేషన్ అధికారుల స్పందన మనకు కనిపించదు కాబట్టి .పట్టణంలో గతంలోకంటే కూడా ఇప్పుడు వాహనాల సంఖ్య బాగా పెరిగింది కానీ రోడ్ల విస్తీర్ణం అలాగే వుంది.సమస్య పరిష్కారానికి చొరవ చూపాల్సింది కార్పొరేషన్ అధికారులే.వారినుండి చర్యలు ఆశించవచ్చా అంటే ప్రజలు పెదవి విరుస్తున్నారు .

# బిల్లు బకాయిలు చెల్లింపు కోరుతూ కాంట్రాక్టర్లు ఆందోళన





ఇబ్బందులు కారణంగా మార్చి, 2025 నాటికి మా బకాయి బిల్లులకు అవసరమైన చెల్లింపులు అందకపోతే,తిరిగి టెండర్లు వేయడం మరియు పనులను చేయలేని స్థితిలో పెండింగ్లో ఉన్న చెల్లింపులు:రూ. 800 కోట్లు,అదేవిధంగా అదనంగా రూ.500 కోట్లు బడ్జెట్ పరిమితుల కారణంగా (%ూవీజ% (గ్రాంట్తో సహా) అప్లోడ్ చేయని బిల్లులను కలిగి ఉంటాయన్నారు.ఇతర రంగాలలో పెండింగ్ చెల్లింపులు: రూ.5,000 కోట్లు క్లియరెన్స్ చేయాలన్నారు.కార్యక్రమంలో ఉమ్మడి వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి కాంట్రాక్టర్స్, మునిసిపల్ కాంట్రాక్టర్స్, సబకా అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నోడల్ టీంని పంపి పరిస్థితిని అధ్యాయనం చేయిస్తా అని హామీ ఇచ్చిన మంత్రి సత్య కుమార్

## - ఊరు సమస్యను తన సమస్యగా భావించి యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



నిజం న్యూస్ బిక్కవోలు మండలం ప్రతినిధి మార్చి 21 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో అసాధారణ రీతిలో పెరుగుతున్న క్యాన్సర్ ,కిడ్నీ మరియు చిన్న పిల్లలకు లివర్ ఫెయిల్యూర్ కేసస్ గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తక్షణం ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో చర్చించారు.వీలైనంత త్వరగా నోడల్ టీంని పంపి పరిస్థితిని అధ్యాయనం చేయిస్తాను అని మంత్రి హామీ ఇచ్చారు వెనువెంటనే కలెక్టర్ తో మాట్లాడిన ఎమ్మెల్యే బలభద్రపురం నీటి కాలుష్యము మరియు వాయు కాలుష్యము అధ్యాయనం చేయవలసిందిగా కోరారు అనంతరం ఏ పి పి సి బి చైర్మన్ కృష్ణయ్య మాట్లాడారు.పొల్యూషన్ కంట్రోల్ అధికారులను బలభద్రపురం వెళ్ళి నివేదిక అందించ వలసిందిగా చైర్మన్ ఆదేశించారు. ఊరు సమస్యను తన సమస్యగా భావించి యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు

# జప్తు చేసిన 23 వాహనాల బహిరంగ వేలం



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 21 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలులో ది.20-03-2025వ తేదీన (గురువారం) ఉదయం 10.00 గంటలకు బిక్కవోలు పోలీసు స్టేషన్ వద్ద అనేక కేసుల నిమిత్తం 102 సిఆర్పిసి సెక్షన్ కింద జప్తు చేసిన 23 వాహనాలను ప్రభుత్వ ఉత్తర్వులు పొందిన తరువాత బిక్కవోలు తాసిల్దార్ సమక్షంలో బహిరంగ వేలం జరిపారు. ఈ వేలంలో 43 మంది పాల్గొన్నారని మొత్తం 23 వాహనాలను ఆరుగురు వ్యక్తులు లక్షా అరవై వేల రూపాయలకు పాడుకున్నట్లు తాసిల్దార్ కృష్ణ, ఎస్సై వీ రవిచంద్ర కుమార్ తెలియజేశారు

# స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్అసోసియేషన్ అనపర్తి యూనిట్ విజయం



అనపర్తి, నిజం చెప్తాం న్యూస్, మార్చి 21: తూర్పు గోదావరి జిల్లా అనపర్తి జి బి ఆర్ విద్యా సంస్థలో పని చేసి అనుసూరి చంద్రరావు రిటైర్ అయ్యారు.కొంతకాలం పెన్షన్ తీసుకుంటూ సుఖ జీవనం సాగిస్తున్నారు.ఆకస్మికంగా ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆయన తిరిగి ఇంటికి రాలేదు.భార్య, కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు.చివరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఏడాది తర్వాత అతని ఆచూకీ లభించలేదని పోలీసులు తెలిపారు.దీంతో భార్య అనంతలక్ష్మి తనకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేయాలని అధికారులద్వారా ఆడిట్ అండ్ అకౌంటెంట్ జనరల్ కు దరఖాస్తు చేసుకున్నారు.ఆమె దరఖాస్తు ను పరిశీలించి ఏ జి ఆమెకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.ఆ ఉత్తర్వులు ప్రకారం ట్రెజరీ అధికారులు అరియర్స్ తో ఫ్యామిలీ పెన్షన్ సొమ్ము ఆమె బ్యాంకు అకౌంట్ కు జమ చేసారు.ఈ విషయం లో తనకు సహకారం అందించి, ఫ్యామిలీ పెన్షన్ మంజూరుకు కృషి చేసిన స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్అసోసియేషన్ అనపర్తి యూనిట్ అధ్యక్షుడు పి వి ఎన్ సూర్యనారాయణ కు , అధికారులకు అనంతలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈవిషయంలో తనకు మార్గదర్శనం చేసిన శ్రీకాకుళం జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంపోలు సత్యనారాయణ, తూర్పు గోదావరి జిల్లా శాఖ అధ్యక్షుడు కె జి కె మూర్తి, వి.కామేశ్వరరావు(రామచంద్రపురం) పి.మాధవరావు(తుని) కు సూర్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.ఇలాంటి సమస్యలు పరిష్కరించి, పెన్షనర్స్ కు సేవ చేయడం చాలా తృప్తిగా ఉందని సూర్యనారాయణ అన్నారు.

# రాజకీయం వ్యాపారం అన్ని డబ్బు ఉన్న వాళ్లకేనా...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ విద్యుత్ నగర్ నిజం బ్యూరో( రామరాజు) మార్చ్ 21: వ్యాపారం, రాజకీయం అన్నీ డబ్బున్నవాళ్ళే చేస్తే, మిగతా జనం దేనికి పుట్టినట్టు అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల చైర్మన్ టి.శివశంకర రావు అన్నారు. కాకినాడ విద్యుత్ నగర్ ఐడియల్ డిగ్రీ కళాశాలలో "సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు "గ్రోత్ ఇంజిన్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై జరుగుతున్న రెండురోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వ ఆలోచనలు అభివృద్ధి విషయంలో ప్రజా భాగస్వామ్యం కీలకమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరచూ చెబుతున్నారని, ఇలాంటి సదస్సులు అందుకు తోడ్పడతాయని, ఎం.ఎస్.ఎం.ఈ. కార్పోరేషన్ ద్వారా డబ్బు పెట్టుబడి లేని వాళ్ళు కుడా సంపద సృష్టించగలరని,

# నాటి ఈనాడు "పత్రశాయి" గుర్తుందా..!

## - నీటిలో తేలియాడే పెద్ద ఆకు...ఆ ఆకుపై పడుకున్న అమ్మాయి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కడియం నిజం బ్యూరో ( రామరాజు ) మార్చి 21:-దేశవ్యాప్త ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీల గురించి అందరికీ తెలిసిందే. ఇక్కడ నర్సరీ రైతులు దేశ విదేశాలలోని ప్రత్యేకమైన మొక్కలను ఇక్కడకు తీసుకొస్తూ ఉంటారు. ఇక్కడినుంచి అనేక ప్రత్యేక మొక్కలు విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. అయితే సుమారు ఇరవై ఏళ్ల క్రితం అంటే 2005లో ఈనాడు మెయిన్ ఎడిషన్ మొదట పేజీలో ఒక వార్త ప్రచురించారు. దేశంలోని అన్ని ఎడిషన్ లోనూ ఆ వార్త వచ్చింది. ఆ వార్త ఏంటంటే నీటిలో తేలియాడే ఆకుపై పసిపాప పాలు తాగుతూ పడుకుంది.అదీ ఆ మొక్క ప్రత్యేకత. మన దేశానికి ఈ మొక్క అప్పుడే పరిచయమైంది. దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశమైంది.రాజమహేంద్రవరం కేంద్రంగా సుదీర్ఘ కాలం పాటు ఈనాడు ఫోటో జర్నలిస్టుగా పనిచేసిన మిత్రులు శ్రీనివాస్ పట్నాయక్ ఈ నర్సరీలలో ఎన్నో ప్రత్యేకమైన ఫోటో వార్తలు ఇచ్చారు. నిత్యం ఇక్కడ మొక్కల్లోని ప్రత్యేకతను గుర్తించడానికి కళ్లల్లో లెన్స్ లు వేసుకుని తిరిగేవారు. ఒకరోజు ఆయనకు వేమగిరి జాతీయ రహదారి పక్కన ఉన్న సుందర రామరాజు నర్సరీలో పెద్దపెద్ద ఆకులతో ఉన్న విక్టోరియా అమెజోనికా(ప్రపంచంలోనే పెద్ద ఆకులు కలిగిన నీటి మొక్క) ఈ మొక్క కనిపించింది. మనం నీటిలో తేలియాడే తామరాకులను చూస్తుంటాము కదా అదే లక్షణాలతో ఈ పెద్ద పెద్ద ఆకులున్న మొక్క ఆయన్ని విశేషంగా ఆకట్టుకుంది. దీని ప్రత్యేకత ఏంటని రైతు ను అడగగా ఈ ఆకు మీద నాలుగు ఐదు నెలలు పైబడిన పిల్లలు పడుకున్నా నీటిలో మునగరని, అంత బలమైన ఆకులని వివరించారు.దక్షిణ అమెరికా నుంచి రైతు సుందర రామరాజు రెండు సార్లు తీసుకొచ్చినా ఇక్కడ అవి జీవించలేదు.మూడవసారి తెప్పించి చాలా జాగ్రత్తలతో పోషించగా ఆ మొక్క ఇటువంటి ఆకులను ఇచ్చింది. అంతే ఎలాగైనా ఆకుపై పాప లేదా బాబును పడుకోబెట్టి ఫోటో తీయాలి అనుకున్నారు పట్నాయక్. కానీ అలా పిల్లలను పడుకోబెట్టడానికి ఏ తల్లిదండ్రులు ఇష్టపడలేదు. చివరకు ఆ నర్సరీలో పనిచేసే కూలీలు కూడా ధైర్యం చేయలేదు. దీంతో అప్పటి కడియం ఈనాడు విలేఖరిగా ఉన్న మిత్రుడు తోకల శ్రీనివాసుకు ఈ బాధ్యత అప్పగించారు.ఆయన తన పలుకుబడి ఉపయోగించి చుట్టుప్రక్కల వారిని ఎంత బ్రతిమలాడినా అంగీకరించలేదు. చివరికి తోకల శ్రీనివాసరావుకు రాజమండ్రిలో ఉండే దగ్గర బంధువైన కామిరెడ్డి సూర్య ప్రకాష్ పై ఒత్తిడి తీసుకొచ్చారు.శ్రీనివాసరావు మాట తీయలేక ఇష్టం లేకపోయినా తన ఆరునెలల పాపను తీసుకొచ్చి ఈ ఆకుపై పడుకోపెట్టారు.అంతే పట్నాయక్ కెమెరా క్లిక్ మంది.అద్భుతమైన ఫోటో ఆవిష్కరించింది.వారు పడ్డ కష్టం ఫలించింది.ఇటువంటి ఫోటోలను హైలైట్ చేయడంలో ఈనాడు దినపత్రిక ఎప్పుడూ ముందుంటుంది.పెద్ద ఫోటో తో ప్రముఖంగా "పత్రసాయి"(ఆకుపై పడుకున్న శ్రీమహావిష్ణువు) హెడ్డింగ్తో ప్రముఖంగా ప్రచురించడంతో నాటి పాఠకులను విశేషంగా ఆకట్టుకుంటుంది.జర్నలిస్టు, ఫోటో జర్నలిస్టు ఇద్దరు శ్రీనివాసరావు లకు ఈనాడు యాజమాన్యం అభినందిస్తూ బహుమతులు అందించారుమరి ఈ ఫోటో పక్కన ఉన్న ఆ డాక్టరమ్మ ఎవరు అనేకదా మీ అనుమానం. పాల డబ్బాతో ఆకుపై పడుకున్నా ఆ పసిపాపే ఈ డాక్టరమ్మ. పసి ప్రాయంలోనే ఎందరో దీవెనలు అందుకున్న ఈ అమ్మాయి జనరల్ కేటగిరిలో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ సీటు సంపాదించింది. ప్రస్తుతం ఆ కాలేజీలో







మొదటి సంవత్సరం చదువుతుంది. పేరు కామిరెడ్డి సాయి సత్య రత్న శ్వేత. సెలబ్రిటీల పిల్లల కంటే ఎక్కువగా ఆరు నెలల వయసులోనే ఈ అమ్మాయి అందర్నీ ఆకట్టుకుంది ప్రస్తుతం చదువుల తల్లిగా పేరు తెచ్చుకుంది.ఆనాడు ఇష్టం లేకపోయినా ఈ ఫోటోకు ఒప్పుకున్నా ఇప్పుడు ఆ అమ్మాయితో పాటు కుటుంబ సభ్యులు అదృష్టంగా భావిస్తున్నారుమరి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పక్కన బక్కబలసగా ఉన్న ఆ వ్యక్తి ఎవరనేది తెలుసుకోవాలి కదా... ఆయనే ఫోటో జర్నలిస్టు శ్రీనివాస్ పట్నాయక్. మరి ముఖ్యమంత్రితో కలిసి ఉన్నది ఎందుకు పెట్టారు అనుకుంటున్నారా..? ఆ ఫోటోకు ప్రతిఫలమే ఈ ఫోటో. పట్నాయక్ తీసిన ఈ అమ్మాయి ఫోటోకు మెచ్చి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2005 సంవత్సరానికి ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డును ఇచ్చింది. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందంటారు పట్నాయక్

# అడవులను కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.అడవులు ఆకుపచ్చ బంగారం...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 21 :- స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరంలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ అటవీ దినోత్సవం సంధర్భంగా విద్యార్థుల కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"అంతర్జాతీయ అటవీ దినోత్సవం, ప్రతి సంవత్సరం మార్చి 21న అడవుల ప్రాముఖ్యత మరియు భూమిపై జీవాన్ని నిలబెట్టడంలో వాటి పాత్ర గురించి అవగాహన కల్పించడానికి జరుపుకుంటామని,

ఈ సంవత్సరం ఇతివృత్తం "అడవులు మరియు ఆహారాలు."అని, అడవులు మానవ మనుగడకు మరియు పర్యావరణ సమతుల్యతకు చాలా ముఖ్యమైనవని,ఎందుకంటే అవి ఆక్సిజన్ను అందిస్తాయని, కార్బన్ను నిల్వ చేస్తాయని మరియు జీవవైవిధ్యానికి మద్దతు ఇస్తాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఐదు బిలియన్లకు పైగా ప్రజలు ఆహారం, ఔషధం మరియు జీవనోపాధి కోసం అటవీ మరియు కలపయేతర అటవీ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని అడవులు మరియు చెట్లు గింజలు, పండ్లు, విత్తనాలు, వేర్లు, దుంపలు, ఆకులు, పుట్టగొడుగులు, తేనె, అడవి మాంసం మరియు కీటకాలకు గొప్ప మూలం, ప్రజల ఆహారంలో అవసరమైన పోషకాలను అందిస్తాయని తెలిపారు. ఆహారాన్ని అందించడమే కాకుండా, అడవులు ఆరోగ్యకరమైన నేలను కాపాడుతూ మరియు నీటి వనరులను కాపాడుతూ ఇంధనం, ఆదాయం మరియు ఉద్యోగాలను కూడా అందిస్తుందని,అటువంటి అడవి తల్లి ని కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సి డి హెచ్ కన్వీనర్ డా శ్రీవల్లి డా నాగేంద్ర డా చైతన్య విద్యార్థులు



పాల్గొన్నారు.

# ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025 వర్క్ షాప్ మీటింగ్

అనపర్తి, నిజం చెప్తాం న్యూస్, మార్చి 21: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సబ్ డివిజన్ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025 వర్క్ షాప్ మీటింగ్ అనపర్తి మండలాలకు సంబంధించి రైతు సాధికార సంస్థ, కమ్యూనిటీ మేనేజెడ్ నాచురల్ ఫార్మింగ్ వ్యవసాయ డిపార్ట్మెంట్ డి ఆర్ డి ఏ సెర్ప్ సమన్వయం తో జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు , డీపీఎం తాతారావు, ఏ డి పి ఎం. వలి, ఏడిఏ కృష్ణ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వచించారు.ఈ కార్యక్రమంలో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక యొక్క నిర్వచనం ముఖ్య ఉద్దేశ్యం ,వివిధ దశలు అనే అంశాలుని ఏపీ సీ ఎన్ ఎఫ్ డిపిఎం తాతారావు వివరించారు.తర్వాత ఏపీ సి ఎన్ ఎఫ్ లో డి ఆర్ డి ఏ, ఎస్ ఈ ఆర్ పి వారి పాత్ర ఏపీ ఎంఎస్, సీసీ లు , ఈవో, ఓబి ల ముఖ్య పాత్ర మరియు సప్త సూత్రాలు గురించి వివరంగా తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారు ఎం ఏ ఓ సురేష్ ముందుగా పచ్చి రొట్ట ఎరువులు,అపరాలు లేదా కొత్త కోసే ముందుగా 30 రకాల విత్తనాలు కిట్ ఉపయోగించమని చెప్పారు.ప్రకృతి వ్యవసాయం , పిఎండిఎస్ గురించి వివరించి అందరూ కలిసి ప్రకృతి వ్యవసాయం ను ముందుకు తీసుకెళ్లాలని తెలియచేశారు.తర్వాత డాట్ వేరివాక కేంద్ర శాస్త్రవేత్తలు,శ్రీనివాసరావు ,దయాకర్, నర్సింహారావు మాట్లాడుతూ.పంటలలో వచ్చే తెగుళ్ల గురించి వాటికి ఉ పయోగించే మందులు గురించి చెప్పడం జరిగింది. పంటలకు ప్రకృతి వ్యవసాయ కాషాయాలు ఉపయోగిస్తే భూమి గాలి నీరు ను బాగుచేసుకోవచ్చు అలాగే పిఎండిఎస్ అనేది చాలా ముఖ్యమైనది అని చెప్పడం జరిగింది.నేల ఆరోగ్యంగా ఉంటే





మనమందరం ఆరోగ్యంగా ఉంటాము. అని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంట చాలా నాణ్యంగా ఉంటుందని వాటికి సర్టిఫికేషన్ కూడజరుగుతుందని చెప్పడం జరిగింది.పండించిన పంటకు విలువ జోడించడం అనేది చాలా ముఖ్యం అని తెలియజేశారు. డి ఆర్ డి ఏ సెర్ప్ అనపర్తి మండల సమాఖ్య అధికారి ఏపిఎం రాజాబాబు ఈ కార్యక్రమని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.మండల స్థాయిలో గ్రామ సంఘ స్థాయిలో చిన్న సన్నకారు మహిళ రైతులు భూమి ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయం చేయాలి అలాగే ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా చేసే సర్వే లో కిచెన్ గార్డెన్ కి సంబంధించి ఇంట్లోనే సేంద్రియ ఎరువు తయారు చేసుకుని వేసుకోవాలని తెలియచేయడం జరిగింది.మండలంలోని ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు పంటలను వెళ్లి చూడడం జరిగిందని వాటినే ప్రతి వారం తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. అలాగే ఏడిఏ కృష్ణ ఈ మీటింగ్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయం విధానముగా ముందు తీసుకొని వెళ్లే ప్రక్రియ లో డి ఆర్ డి ఎ సెర్ఫ్ మూడు మండలకు సంబంధించిన ఎంతగానో సహకరించాలి అని తెలియజేయాలి అని చెప్పారు. వ్యవసాయ శాఖ వారు ప్రకృతి వ్యవసాయం ముందుకు వెళ్లే ప్రక్రియ లో ముఖ్యప్రాత పోషించాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం అనపర్తి మండలాల సంబంధించిన ఆదర్శ రైతులు మరియు మహిళా రైతు అనుభవాల తెలియజేశారు. వారికి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్ ఎఫ్ ఏ కృపావతి, రామకృష్ణ, హరీష్, డి ఆర్ డి ఏ సెర్ఫ్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి పాలాభిషేకం



సంస్థాన్ నారాయణపురం,మార్చి21,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాక నవీన్,ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మంత్రులకు,మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,దామోదర రాజనర్సింహ్మా,ఉత్తంకుమార్ రెడ్డి,కి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం,కి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.రాష్ట్రంలో ఎస్సీ లో ఉన్న 59 కులాలను 3 మూడు గ్రూపులుగా అసెంబ్లీలో బిల్లు తీర్మానం చేసి పార్లమెంటుకు పంపడం జరిగింది.అందులో భాగంగానే నారాయణపూర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి ఎస్సీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు ఎండి అక్బర్ అలీ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,నారాయణపూర్ మండల ఉపఅధ్యక్షులు ఎర్ర వెంకటేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,మాజీ సర్పంచ్ ప్రజ్ఞ నాయక్,ఉప్పల నాగరాజు,గునిగంటి రాజు,రిపోర్టర్ సింగం కృష్ణ,శ్రీకాంత్,కిషన్ నాయక్,నాతి లక్ష్మణ్,యశ్వంత్ యాదవ్,కొండ నవీన్,రాసమల్ల వీరేశం, తదితరులు,పాల్గొన్నారు,పాల్గొన్నారు.

# మైనారిటీ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను గుర్తించండి
### -ఎండి అక్బర్ అలీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు



సంస్థాన్ నారాయణపురం,మార్చి21,(నిజం చెపుతాం):యదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి అక్బర్ అలీ తనకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని పత్రిక ప్రకటన ద్వారా కోరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ కోసం తను ఎంతో పనిచేశానని తనుకు ప్రస్తుతం 65 సంవత్సరాలు ఉన్నాయని గత 40 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్నానని గతం లో ఎంపీటిసి గా,వ్యవసాయ సహకార బ్యాంకు డైరెక్టర్ గా కూడా పోటీ చేశాను అని కాంగ్రెస్ పార్టీ గత 10 పది సంవత్సరాలుగా అధికారం లో లేకున్నా పార్టీ పిలుపుమేరకు ప్రతి కార్యక్రమాన్ని తన సొంత డబ్బులతో నిర్వహించను అని తెలిపారు.గతంలో టిఆర్ఎస్,కమ్యూనిస్టులతో అనేక పోరాటాలు చేశానని గత జిల్లా అధ్యక్షులు ప్రస్తుత భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డీ కీ కూడా తెలుసు అని నారాయణపురం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భద్రవోణి నరసింహ కూడా గతంలో అనేకమార్లు విన్నవించుకున్నానని కూడా తెలిపారు.ఈసారి పార్టీ అధికారం లో వచ్చింది ప్రస్తుతం మార్కెట్ కమిటీ నియామకాలు జరుగుతున్నందున తనకు మైనారిటీ కోటలో అయినా పదవీ ఆశిస్తునాను అని వారు తెలిపారు.గత ఉపఎన్నికలో చాలా మంది పార్టీని వదిలి వెళ్ళిన తాను మాత్రం పార్టీ నే నమ్ముకొని పనిచేశానని గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారు తెలిపారు.ఈ సందర్భంలో తనకు సరైన గుర్తింపు దొరకడం లేదని అక్బర్ అలీ ఆవేదన చెందారు.

# వెల్మకన్నే గ్రామానికి ఎల్ఈడి లైట్ల మంజూరు



వెల్నకన్నె,మార్చి21,(నిజం చెపుతాం): మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెల్మకన్నె గ్రామానికి 28 ఎల్ఈడి లైట్లు మంజూరు చేసి పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్ రవి,వెల్మకన్నె గ్రామ శాఖ అధ్యక్షులు నూర్ మహ్మద్,మునుగోడు అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నాగేష్,మాజీ ఎంపీటీసీ చాపల మారయ్య,కంపే దుర్గయ్య,చల్లమల్ల యాదగిరి రెడ్డి,భీమనపల్లి పెంటయ్య,టేకుమట్ల శ్రీరాములు,భీమనపల్లి రమేష్,వరికుప్పల పాపయ్య,భీమనపల్లి మల్లయ్య,భీమనపల్లి శంకర్,భీమనపల్లి పవన్,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయాలి....

కాకినాడ, మార్చి 21 (నిజం ప్రతినిధి):పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను పురోగతిపై శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్.. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్, డైరెక్టర్ కృష్ణ తేజ, ఆర్డబ్ల్యూఎస్ ఇతర ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సంబంధిత శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ నెల 22న ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం నిర్వాహణ, పల్లె పండుగ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, మినీ గోకులాలు, ఫారంఫండ్స్ ఇతర పనుల ప్రగతిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. జిల్లాల కలెక్టర్లతో చర్చించారు. నిర్దేశించిన లక్ష్యంలోపు పనులు పూర్తి చేయడంతో





పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై జిల్లా అధికారులకు ఆయన దిశా నిర్దేశనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 22 శనివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామం పంచాయతీ పరిధిలో ఫారంఫండ్స్ పనుల గ్రౌండింగ్ చేయాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను తప్పనిసరిగా ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 196 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి గాను 138 కిలోమీటర్లలో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 804 మినీ గోకులను నిర్మించామని, 2500 ఫారంఫండ్స్ కు గాను 823 గ్రౌండింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం 123 కోట్ల పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీపీవో రవికుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈవో జి.రాంమ్ కుమార్, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏవీఎస్.శ్రీనివాసు, ఈఈ మల్లికార్జునరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎన్.భారతి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయం వ్యాపారం అన్ని డబ్బు ఉన్న వాళ్లకేనా...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ విద్యుత్ నగర్ నిజం బ్యూరో( రామరాజు) మార్చ్ 21: వ్యాపారం, రాజకీయం అన్నీ డబ్బున్నవాళ్ళే చేస్తే, మిగతా జనం దేనికి పుట్టినట్టు అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల చైర్మన్ టి.శివశంకర రావు అన్నారు. కాకినాడ విద్యుత్ నగర్ ఐడియల్ డిగ్రీ కళాశాలలో "సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు "గ్రోత్ ఇంజిన్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై జరుగుతున్న రెండురోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వ ఆలోచనలు అభివృద్ధి విషయంలో ప్రజా భాగస్వామ్యం కీలకమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరచూ చెబుతున్నారని, ఇలాంటి సదస్సులు అందుకు తోడ్పడతాయని, ఎం.ఎస్.ఎం.ఈ. కార్పోరేషన్ ద్వారా డబ్బు పెట్టుబడి లేని వాళ్ళు కుడా సంపద సృష్టించగలరని, ఈ కార్పోరేషన్ ద్వారా లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు. ఇరవై లక్షల ఉద్యోగాల కల్పన అంటే అన్నీ ప్రభుత్వ ఉద్యోగాలే అని భావించడం సరికాదని, పరిశ్రమల స్థాపన ద్వారా కుడా ఉద్యోగ కల్పన జరుగుతుందని, పరిశ్రమలంటే నగరాల్నే ఊహించకూడదని, గ్రామీణ ప్రాంతాల్లోను అవకాశం ఉందని ఆయన అన్నారు. శాతవాహనుల కాలంలో దేశ విదేశాలకు సంపద ఎగుమతులు చేసిన సుసంపన్న రాష్ట్రంలో ఉన్నామని, ప్రజలు,ప్రభుత్వం కలికట్టుగా పనిచేస్తే ఏదీ మనకు అసాధ్యం కాదని శివశంకరరావు అన్నారు. ఇలాంటి ప్రయోజనకర సదస్సుల్లో విద్యార్థులు కాలక్షేపం చేయకూడదని, వక్తలు చెప్పే విషయాల్ని ఆకళింపు చేసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన అన్నారు. ఐడియల్ కళాశాలల సెక్రటరీ కరెస్పాండంట్ డా. పి. చిరంజీవిని కుమారి మాట్లాడుతూ.. చదివితే ప్రభుత్వమే ఉద్యోగాలిస్తుందనే భావంలో మార్పు వచ్చిందని, విద్యార్థి విజ్ఞాన




సంపద పెంచుకుంటే ఎం.ఎస్.ఎం.ఈ. లాంటి సంస్థలు ద్వారా తన ఉద్యోగం తానే సృష్టించుకోగలడని, అందుకే ప్రభుత్వ, ఎం.ఎస్.ఎం.ఈ. సంస్థ ఆశయాల్ని విద్యార్థులకు అందివ్వడానికి తమ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ ఎం. రంజిత్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కె.ఎస్.వాసు సారథ్యంలో ఈ జాతీయ స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు.ఇంకా ఈ సదస్సులో తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కామర్స్ మరియు మేనేజ్మెంట్ విశ్రాంత ప్రొఫెసర్ ఆచార్య హిమాచలం దాసరాజు ప్రధాన వక్తగా పాల్గొని, ఎం.ఎస్.ఎం.ఈ. కార్పోరేషన్ – కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం, వికసిత్ భారత్ ఉద్దేశాలు, యువ విద్యార్థులకు ఉన్న ఉద్యోగ ఉపాధి అవకాశాల్ని ఆయన వివరించారు. విద్యార్థులు ఈ దశలోనే కష్ట పడాలని తద్వారా విజయం సాధించవచ్చని అన్నారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఆచార్య ఎం. ప్రసాద రావు, ఢిల్లీ కేంద్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. బి, శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. సత్యనారాయణ సదస్సుకు అధ్యక్షత వహించగా, కన్వీనర్ డా. జీ. స్టీవెన్ రాజు ఈ జాతీయ సెమినార్ ఉద్దేశాల్ని తెలియజేసారు. కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు జి.వి.కృష్ణంరాజు, విశ్రాంత కామర్స్ ప్రొఫెసర్ జి.వి.కె.వర్మ, ఎస్.ఎస్. శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వి. కామరాజు, కామర్స్ విభాగ అధిపతి వి. నాగేశ్వర రావు, మేనేజ్మెంట్ స్టడీస్ విభాగ అధిపతి ఇ. శ్రీనివాస రావు, ఒయాసిస్ సంస్థ అధినేత అడపా ప్రభాకర్ బాబ్జీ, వై ఆర్ ఎల్ చౌదరి, డి. విశ్వనాథరాజు,ప్రొఫెసర్స్ పాకలపాటి ప్రసూన, ఎం. శశిరేఖ, డి. కిరణ్ ఎం.గోపాలకృష్ణ యాదవ్, కె. మౌనిక, ఎస్. రమణ, అర్జునరావు,కృష్ణ సీత, ప్రసన్న, జి. సాయి లక్ష్మి, పవన కుమారి, కే. మౌనిక వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ సెమినార్ లో పాల్గొన్నారు.

# ఓకే దేశం... ఓకే ఎన్నిక పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి..

యాదగిరిగుట్ట,మార్చి21(నిజంచెపుతాం) కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు బిల్లు రూపొందించిందని.. ఈ బిల్లు వల్ల దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కార్యదర్శి వైజయంతి అన్నారు. శుక్రవారం బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వైజయంతి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వేర్వేరుగా జరగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని. ఆర్థికంగా కూడా దేశ ప్రగతి కుంటూ పడుతుందన్నారు.ఒకేసారి జరగడం వల్ల ఎన్నికల వ్యయం అనేది భారీగా తగ్గుతుంది దాంతో పాటు స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడతాయి అన్ని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందే విధంగా తోడ్పడుతుంది దేశ శ్రేయస్సు కోసం ఎలాంటి నిర్ణయాలు అయినా స్వేచ్ఛగా తీసుకునే అవకాశం ఉంటుందని,ప్రాంతీయ







పార్టీల బ్లాక్మెయిల్ ఉండదని దీనిపైన ఎలాంటి అపోహలు ఉండరాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలుగుల సురేష్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు మల్లేష్,దొమ్మట ప్రభాకర్, వాసుదేవరెడ్డి, సీనియర్ నాయకులు నల్ల వెంకట్ రెడ్డి, రంగా సత్యం,బెలిదే అశోక్,తాళ్ల భాస్కర్ రెడ్డి ,జవహర్, శ్రీనివాస్,రాజమణి, బుచ్చిబాబు, బూడిద నవీన్,సుడుగు రాజ్ రెడ్డి,సత్యనారాయణ,ఆకుల దేవేందర్,వంశీ, శ్రీకాంత్,కర్రె శ్యామ్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖలో ఉద్యోగం సాధించిన సుభాష్ చంద్రబోస్ ను సన్మానించిన రహీమ్ షరీఫ్

సంస్థాన్ నారాయణపురం,మార్చి21,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఏలె సుభాష్ చంద్రబోస్ గతంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినప్పటికీ నేడు కేంద్ర రక్షణ శాఖలో ఆడిటర్ గా ఉద్యోగం సాధించిన సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ శాలువ కప్పి ఘనంగా సన్మానం చేసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం రహీం షరీఫ్ మాట్లాడుతూ ఏలే సుభాష్ చంద్రబోస్ నారాయణపురం మండలంలో పుట్టి ఇంత మంచి ఉద్యోగానికి ఎన్నికవ్వడం నారాయణపురం మండలానికి గర్వంగా ఉందని అదేవిధంగా నేటి యువత చెడుదారులకి పోకుండా ఏలే సుభాష్ చంద్రబోస్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని యువతను కోరడం జరిగింది.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి శ్రవణ్ కుమార్ గౌడ్




ఆలేరు మార్చి 21 (నిజం చెపుతాం) సర్దార్ సర్వాయి పాపన్న సేన ఆధ్వర్యంలో చలో జనగామ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి జనగామ కు బయలుదేరిన పాపన్న సేన సభ్యులు సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ ని ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఘనంగా సన్మానించి వారికి సంఘీభావం తెలిపారు.వారి వెంట పుట్ట మల్లేష్ గౌడ్,ఆరేప్రశాంత్ గౌడ్,పల్లె నరసింహులు గౌడ్,మొరిగాడి చంద్రశేఖర్ గౌడ్,పులిపలుపుల మహేష్ గౌడ్,బీస కృష్ణంరాజు గౌడ్,సీస సత్తయ్య గౌడ్,పల్లె మహేష్ గౌడ్,మొరిగాడి మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీల్లో మెడల్స్ సాధించిన.. ఇరిగేషన్ శాఖ డీఈఈ



## -డీఈఈ రుప్లా నాయకును అభినందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజపేట,మార్చి21(నిజంచెపుతాం) ఇరిగేషన్ శాఖ జగదేవ్‌పూర్ (సీఛీఫ్) ఇంజినీర్ విభాగం 08లో డీఈఈ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్) విధులు నిర్వహిస్తున్న రూప్లా నాయక్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించిన సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా సత్కరించి, అభినందించారు. 2025 ఫిబ్రవరి 23న నిర్వహించిన, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో రూప్లా నాయక్ సత్తా చాటి బంగారు పతకం (గోల్డ్ మెడల్) ఒక వెండి పతకం (సిల్వర్ మెడల్) సాధించి తన క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్నారు. గతంలో చండీగఢ్‌లో నిర్వహించిన( ఏఐసీఎస్ )ఓపెన్ కేటగిరీ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో కూడా అత్యుత్తమ ప్రదర్శనతో మెడల్స్ సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు.ఇది జిల్లా ప్రజలకు గర్వకారణం మాత్రమే కాక, యువతకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో ప్రతిభ కనబరిచిన రూపుమ్ కు ప్రభుత్వ విప్,జిల్లా కలెక్టర్ ఘన సన్మానం



ఆలేరు మార్చి 21 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జగదేవ్ పుర్ ప్రాజెక్టు విభాగం డిఈఈ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ఆర్.రూపుమ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ప్రతిభతో రాష్ట్రస్థాయి కీర్తి ప్రతిష్టలు పొందారు. 2025 సంవత్సరం ఫిబ్రవరి 23న జరిగిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం మరియు వెండి పధకం సాధించి తన నైపుణ్యాన్ని చాటుకున్నారు.అలాగే చండీగఢ్ లో నిర్వహించిన ఏఐసిఎస్ ఓపెన్ కేటగిరి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రదర్శనతో అందరి దృష్టినీ ఆకర్షించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతు రావు లు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా విద్యాశాఖ అధికారికి ఆహ్వానం...



రాజాపేట, మార్చి21 (నిజంచెపుతాం) రాజాపేట మండలం బొందుగుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుని గా విధులు నిర్వహిస్తున్న ఇప్ప వెంకటయ్య ఈనెల చివర్లో ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా, శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారికిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లి గ్రామానికి చెందిన జలంధర్ కు ఓయూ డాక్టరేట్

మోటకొండూరు: మార్చి 21(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని కాటేపల్లి గ్రామానికి చెందిన పచ్చిమట్ల సత్తయ్య - చంద్రకళ కుమారుడు పచ్చిమట్ల జలంధర్ కు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు డిపార్ట్మెంట్ ఆయన డాక్టరేట్ ప్రధానం చేశారు.జలంధర్ ప్రాథమిక విద్యాభ్యాసం కాటేపల్లి ప్రభుత్వ పాఠశాలలో, ఉన్నత విద్య మానస విద్యా మందిర్ ముత్తిరెడ్డి గూడెంలో చదివి అనంతరం ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ ఎస్.ఎల్.ఎన్.ఎస్ కళాశాల భువనగిరి పట్టణ కేంద్రంలో పూర్తి చేశారు.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతున్నప్పుడు జలంధర్ తన పాట మాటతో ఉద్యమంలో భాగస్వామ్యమై అదే ఆకాంక్షతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.కామ్ చేయడం కోసం అడుగుపెట్టాడు. ఆ సమయంలో పూర్తిగా ఉద్యమంలో పాల్గొంటూనే ఎంకం,బిఈడి పూర్తి చేశాడు. ఆ తర్వాత సాహిత్యం మీద మక్కువతో ఎంఏ తెలుగు ఆర్ట్స్ కళాశాలలో చేశాడు. నెట్.జె.ఆర్,పీజీ ద్వితీయ సంవత్సరంలోనే ఉత్తీర్ణులై జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కు ఎంపికయ్యారు. అదే యూనివర్సిటీలో ఆచార్య సూర్య ధనుంజయ్(వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్) ఆయన పర్యవేక్షణలో "జూకంటి జగన్నాథం సాహిత్యం - పరిశీలన"అనే అంశం పై పరిశోధన చేశారు.ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ,ఆచార్య సూర్యా ధనుంజయ్,ఆచార్య చింతకింది కాశీం( ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్),ఆచార్య ఎ.విజయ లక్ష్మి,ఆచార్య రఘు మరియు రీసెర్చ్ స్కాలర్స్ పీజీ విద్యార్థులు జలంధర్ నీ అభినందించారు. కాటేపల్లి గ్రామం నుండి పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందిన మొదటి విద్యార్థి జలంధర్ అయినందుకు కుటుంబ సభ్యులు,గ్రామ



ప్రజలు,మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ... శుభాకాంక్షలు తెలియజేశారు..

# గూడూరు మండల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ద్వారా 2.5 కోట్ల నిధులు

గూడూరు ప్రతినిధి మార్చి 21 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ గూడూరు మండల 39 గ్రామపంచాయతీలకు అంతర్గత రోడ్ల అభివృద్ధి కోసం నరేంద్రమోడీ గారు కేంద్ర ప్రభుత్వం ద్వారా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రెండు కోట్ల యాభై లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది ఆ నిధులతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారుస్థానిక కాంగ్రెస్ నాయకులు ,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక్క రూపాయి నిధులుతేలేక పోయిన సీసీ రోడ్డు శంకుస్థాపనలలో నాయకులు పోటీపడుతూ టెంకాయలు కొడుతున్నారని అన్నారు రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారెడి తప్ప తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు బీసీ బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలిపిందని... కానీ బీసీ బిల్లుపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగపరమైన విధానాలతో ముందుకు పోవడం లేదని అన్నారు.. బీసీలను మరోసారి మోసం చేసే కుట్రగా ఉందని అన్నారు..గ్రామాల్లో పాలన పడక వేసిందని కాంగ్రెస్ నాయకుల్లో ఉప్పరు షర్వాణి- అందరు పర్షని అన్నట్టుగా ఉంది అని స్వయంగా నిండుసభలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని అన్నారు రైతులకు బోనస్ పడతాయని ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు... ఈ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకునే నాధుడే లేరు అనీ బోరుమంటున్నారు...ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారుఈకార్యక్రమంలో గుండబోయిన మల్లేష్ యాదవ్, చలుపూరి శ్రీశైలం, బత్తుల లక్ష్మణ్, కోరే



అనిల్, పాండవుల మల్లయ్య, చల్ పూరి రాజు, బురుగు సాయికుమార్, యశ్వంత్ , దేవ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

గూడూరు ప్రతినిధి మార్చి 21 నిజం చెబుతాం గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు చిట్టె వెంకన్న ఆధ్వర్యంలో శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్ ఆదేశాల మేరకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ 42% అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు మరియు %ాజ% రిజర్వేషన్ చట్ట భద్రత కల్పించినందుకు కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఉదయం 10 గంటలకు గూడూరు మండల కేంద్రములో అంబేద్కర్ సెంటర్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న ఆధ్వర్యంలో పాలభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాంకుడొత్ కొమ్ములు,జిల్లా నాయకులు బుడిగే సతీష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,జిల్లా సహాయ కార్యదర్శి అగ్రేమ్ వీరస్వామి,పట్టణ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, మండల నాయకులు పూజారి శంకర్,రసూల్,చీకటి శ్రీనివాస్,మంగిలాల్, బాలు నాయక్,ఎలమందల శ్రీను, సుర గంగయ్య, శ్రీను,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు అజ్మీర మాలు నాయక్,పట్టణ యూత్ అధ్యక్షులు వల్లపు నాగరాజు,వివిధ గ్రామాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్ర పఠాలకు పాలాభిషేకాలు చేసిన కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు

వేలేరు మార్చి 21(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ ఆదేశాల మేరకు ఈ రోజు వేలేరు మండల కేంద్రంలో వేలేరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హనుమకొండ మనోజ్, వేలేరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కనుకం రాజయ్య ఆధ్వర్యంలో వేలేరు అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్ర పఠాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం సద్దాం హుస్సేన్ గారు మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య, వైద్యం,స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు చేస్తూ అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంత గొప్ప విషయమన్నారు.



30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం, అహర్నిశలు దళిత జాతికి దళిత ఉప కులాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కల శంకర్, ఎంఆర్పి



ఎస్ అధికార ప్రతినిధి రామంచ ఏసు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, కొలిపాక వెంకటేష్, నాయకులు మోతె రవీందర్, కుర్సపెల్లి అజయ్, ఆరిఫ్, కనుకం సాంబరాజు, కొయ్యడ ఎల్లయ్య, బొచ్చు శ్రవణ్ భుజంగం, భట్టు ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం(ములుగు) మార్చి21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ లో జిల్లా స్థాయిమాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకుచేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్నినియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు మత్తు



పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తె వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి, డి ఎస్ ఆర్ బీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రొబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుర్గేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 21,( ని జ % శీ % న్యూస్ )మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం పెద్దనాగారం వద్ద రోడ్డుప్రమాదానికి గురై మానుకోట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి తమ బృందంతో వెళ్లి శుక్రవారం పరామర్శించారు. బాధితులను అడిగి జరిగిన ఘటన గురించి ఆరా తీశారు. వారి వారి కుటుంబ నేపథ్యాలు తెలుసుకుని చెలించిపోయారు. అనంతరం మిడియాతో మాట్లాడుతూ, రెక్కాడితే గాని డొక్కాడని దళిత పేద కుటుంబాలు రోడ్డు ప్రమాదంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయని, ఆర్థికంగా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వారి వెంట కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు మందుల మహేందర్, ప్రశాంత్, కందిపాటి బిక్షపతి .కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే వ్యవసాయ కూలీలకు ప్రమాదాలు మరణాలు



**- మరణించిన కుటుంబానికి 30 లక్షలు, గాయపడిన వారికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి.**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్.**

తొర్రూరు మార్చి21(నిజం చెప్పుతాం)కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలకు పండ్లు కల్పించకపోవడంతోనే వలసలు వెళుతూ ప్రమాదానికి గురికావడం జరుగుతుందని. వలస కూలీలుగా వెళుతూ ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాదానికి గురై మరణించిన కుటుంబానికి 30 లక్షలు, గాయపడిన వారికి పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దొనక దర్గయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల సమయంలో కూలికి వెళ్తున్న క్రమంలో ఆటో ను వెనక నుండి లారీ ఢీకొట్టగా ప్రమాదానికి గురై మరణించిన మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన గూడెల్లి అరుణ స్వగృహానికి వెళ్లి అరుణ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం యాకూబ్, ధర్గయ్య లు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు పనులు కల్పించకపోవడంతోనే దూర ప్రాంతాలకు కూలీలు వలస వెళ్తున్నారని వచ్చి పోయే తరుణంలో ఎన్నో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఈ మరణాలు ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కూలీలకు ఉపాధి హామీ పథకంలో పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని దినాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని ప్రభుత్వంపై ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యాచరణ సిద్ధం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి వెనుకాడ బోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబానికి గాయపడిన వారికి అన్ని విధాల ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు.

# దేశానికి ఆదర్శం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి











**- మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 21,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా నెహ్రూ సెంటర్ వద్ద శుక్రవారంటి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు మేరకుఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% బిల్లు అసెంబ్లీలో ఆమోదం చేసిన శుభ సందర్భంగా మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.భారతదేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని సాహసవంతమైన నిర్ణయాలు తీసుకొని పనిచేస్తున్న వ్యక్తులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రథమ వరసలో ఉంటారని ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీల రాజకీయ విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం 42% రిజర్వేషన్ అమలు చేస్తా అని చెప్పిన మాట ప్రకారం అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి అదే కాకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి, అన్ని రాష్ట్రాల కంటే ముందు ఎస్సీ వర్గీకరఉం చేసిన ఘన చరిత్ర రేవంత్ రెడ్డికి దక్కుతుందని, అదే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే అనేకమైన విప్లవాత్మమైన మార్పులు తీసుకొచ్చి సుమారుగా 65 వేల పైగా ఉద్యోగాలు నియమికలు పూర్తిచేసి గ్రూప్ వన్ ఉద్యోగం గ్రూప్-2 ఉద్యోగం ఇతర ఉద్యోగాలను కూడా సకలంలో పూర్తి చేసిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం గా ఉందని గత ప్రభుత్వం చేసినటువంటి అప్పులు తీర్చుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను కూడా అన్నిటినీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ సంపూర్ణంగా ప్రజలందరి మన్నాలు పొందుతూ పరిపాలన చేస్తుందని మాట్లాడం జరిగింది. అదే కాకుండా కొంతమంది వ్యక్తులు ముఖ్యమంత్రి గారి మీద దుష్ప్రచారం చేస్తున్నారు అవన్నీ మానుకోవాలి అన్ని తానే ఒక్కడే పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టిన ఘనుడు ఘనా చరిత్ర గలడు రేవంత్ రెడ్డి అటువంటి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ సోల్జర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కాపాడుకోవాలని చెప్పి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం యువ నాయకుడు ఎండి అలీమ్ పాషా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి సత్య మనోరమ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన వారిలో ఉన్నారు.నెహ్రూ సెంటర్ వద్ద ధర్నా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వారు.టీపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గూగుల్ వెంకట్ నాయక్, టీపిసిసి ఓబీసీసీలు రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రామదాస్,ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు బానంద్ ప్రసాద్ నాయక్, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం వీరన్న బండి వెంకన్న గాంధీ పురం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రావిశెటి శేఖర్, దండం వెంకన్న టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ సింగ్ టౌన్ ప్రధాన కార్యదర్శి బందారు చిరంజీవి కాంగ్రెస్ పార్టీ నాయకులు సప్పిడి రంజిత్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్య మనోరమ్మమహిళా కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అనంతుల రాజమ్మ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళావతి, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మ, సరస్వతి, గూగుల్ దేవి మాజీ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) మార్చి21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు.పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మొదటి రోజు సెంటర్లో విద్యార్థులు పూర్తి గా హాజరు, తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా, నిబంధనలను పకడ్బందీగా పాటించాలని చీఫ్ సూపర్డెంట్ వజ తిరుపతి మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ యాద నాగ ఝాన్సీని సూచించారు.



# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం(ములుగు) మార్చి21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ లో జిల్లా స్థాయిమాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకుచేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల





వినియోగాన్నినియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి, డి ఎస్ ఆర్ బీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రోబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుర్గేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో విచ్చలవిడిగా మొక్కజొన్న నకిలీ విత్తనాల అమ్మకం

**- ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్.**

ఏటూరునాగారం(ములుగు)మార్చి21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మండలరైతులు నకిలీ మొక్కజొన్న సీడ్స్ తీసుకుని పంట చేతికి రాకపోవడంతో నకిలీ విత్తనాలుగా తేలడంతో మధు అనే రైతు మనస్తాపానికి గురై నిన్న పురుగుల మందు తీసుకోని మరణించడం జరిగింది అని అన్నారు .ఈ సమస్య పరిష్కారం కొరకు వెంకటాపురం మండల రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ పాల్గొని మొక్కజొన్న రైతులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొక్కజొన్న నకిలీ విత్తనాలు ఏజెన్సీ ప్రాంతాలలో ఏజెంట్లుగా ఉంటూ నకిలీ విత్తనాలు ఆదివాసి రైతులకు అమ్ముతున్నారని అన్నారు . దీనివల్ల ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న రైతులు ఆ నకిలీ విత్తనాలకు తీసుకొని దాదాపు700 నుండి 1000 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలు పంట పొలాలలో వేసి మొక్కజొన్న మొక్క పెరిగింది తప్ప మొక్క జొన్న కంకి గింజలు కాలేదని అన్నారు . రైతులు కొన్ని రోజుల గడిచిన తర్వాత రైతుల పొలాలు మొత్తం మొక్కజొన్న పంట నష్టం కావడం జరిగింది. నకిలీ సీడ్స్ విత్తనాల అయిన సింజంట ,హైటెక్ ,మొంఏంటా మోదలగు కంపెనీకి యజమాన్యాన్ని అడగగా వాళ్ళు ఈ యొక్క సమస్య నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు . మరణించిన వ్యక్తికి కంపెనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా 1000 ఎకరాల పంట నష్టం చేసిన మొక్కజొన్న సీడ్స్ విత్తనాల కంపెనీలు అన్ని ప్రతి ఒక్క రైతుకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసి నిందితులను శిక్షించే వరకు వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఒక ఏజెన్సీ ప్రాంతంలో 1/70 ఆక్ట్ అమలులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఈ విధంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు అంటే అది ఎటునాగారం ఐ టి డి ఏ పి ఓ యొక్క బాధ్యత రహితమే అని అన్నారు. ములుగు జిల్లా అధికారుల యంత్రాంగం ఆదివాసి లపై దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఒక విత్తన ఏజెన్సీ ఎటునాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో డిస్టిక్ బ్యాట్ చేస్తున్న కంపెనీలు ఏజెన్సీ ఆక్ట్ ప్రకారం ఐటీడీఏ పీవో అనుమతులతోనే మాత్రమే ఈ యొక్క సీడ్ విత్తన కంపెనీలు రైతులకు అగ్రిమెంటు రూపంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు 1960 మనీ లెండర్



ఆక్ట్ ఏమైందని అన్నారు. ఆదివాసి చట్టాలపై భారత రాజ్యాంగంలో రాయడమే తప్ప ఆదివాసి ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఆ యొక్క చట్టాలను అమలు చేయడంలో ములుగు జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ఎటునగరం పీవో అధికారులు విఫలం అయిన అన్నారు పనికిరాని కంపెనీలు అన్నీ అమాయకపు ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసులపై వ్యాపారాలు చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని అన్నారు ఇక్కడున్న అధికారుల యంత్రాంగం రాజకీయాలకు లోబడి భాంచంద్ దొర అనే పరిపాలన చేస్తున్నారని అన్నారు. మా హక్కులు మాకు ఇవ్వండి లేకపోతే ఇక్కడ నుండి వెళ్ళిపొండి అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎటునగరం మండల అధ్యక్షుడు వినుకోలు చక్రధర్ ములుగు బిజెపి జిల్లా నాయకులు విష్ణు.

## నర్సింగ్ తరగతులకు తాత్కాలికంగా ఆయుష్ భవనం ఏర్పాటు చేయాలని, కళాశాల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి21: భూపాలపల్లి జిల్లాలోని ఐడిఓసి కార్యాలయంలో శుక్రవారం నాడు వైద్య, నర్సింగ్, ఆయుష్, సీహెచ్‌సి, టీజీఎంఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ భవనంలోని రెండు అంతస్తులను నర్సింగ్ కళాశాల నిర్వహణకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కార్యాలయం నుండి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి, కళాశాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. తాత్కాలికంగా భవనం వినియోగం గురించి కమిషనర్ తో మాట్లాడతానని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఆయుష్ ఇంచార్జ్ తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి డీఈ రాందేవ్, ఏ ఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా బయో మందులు విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు..

- 6లక్షల రూపాయల బయోమందులు స్వాధీనం..
- వివరాలు వెల్లడించిన ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ్‌జీ

%ఏటూరునాగారం(ములుగు) మార్చి21నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:నకిలీ విత్తనాలు, అనుమతులు లేకుండా బయో మందులు విక్రయిస్తున్న వారిపై పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపే దిశగా చర్యలు చేపట్టింది. కాగా ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్సై తాజుద్దీన్ గురువారం రోజున పోలీస్, అగ్రికల్చర్ శాఖ అధికారులు సంయుక్తంగా అనుమతులు లేకుండా బయో మందులు నిలువ చేసి ఉంచిన ఒక ఇంటి లో అర్ధ రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 6 లక్షల విలువ గల బయోమందులను స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేశారు కాగా ఇందుకు సంబంధించిన వివరాలను ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఏటూరు నాగారం ఏ ఎస్ పి కార్యాలయంలో శుక్రవారం రోజున మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కందిచర్ల గ్రామం కు చెందిన రావూరి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఆకుల వారి ఘనపురం కాలనీలోని (ఇంటి నెంబరు.12-364) అనే ఇంటిలో అద్దెకు ఉంటూ ఎలాంటి అనుమతులు లేకుండా బయోమందులు నిల్వచేసి వెంకటాపురం చెర్ల ప్రాంతాలలో విక్రయాలు జరుపుతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు గురువారం రోజు అర్ధ రాత్రి సమయంలో పోలీస్, అగ్రికల్చర్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడులు నిర్వహించి అనుమతులు లేకుండా నిలువ చేసి ఉంచిన 410 లీటర్ల ద్రవపదార్థం, 30 కేజీల ఘనపదార్థం గల బయోమందులను పట్టుకోవడం జరిగిందన్నారు. వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అనుమతులు లేకుండా విక్రయిస్తున్నబయోమందులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అలాగే అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వ్యక్తిపై శాఖా పరమైన కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు. ఈ ఆకస్మిక దాడులలో అనుమతులు లేకుండా బయోమందులు విక్రయిస్తున్న వ్యక్తి వద్ద నుండి %ఆ39ఇ+%3287 అనే వ్యానును స్వాధీనం చేసుకోవడం జరిగిందని అలాగే పట్టబడిన బయోమందుల విలువ ఆరు లక్షలు ఉంటుందని ఏఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా



ఏఎస్పీ మాట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాలు, నకిలీ మందులు, అనుమతులు లేకుండా బయోమందులు విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు అలాగే యువత ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగులు పాల్పడిన, నిర్వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం

- జిల్లా విద్యాశాఖ అధికారి: యం రాజేందర్

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 21: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాలలో శుక్రవారం ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్ తెలియజేశారు. పదవ తరగతి పరీక్షలకు 3449 విద్యార్థులకు 3441 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.సింగరేణి పాఠశాల %ం% ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి కాటారం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో వైద్యము, కరెంటు, రవాణా సౌకర్యము తదితర మౌలిక వసతులు ఏర్పాట్లు చేసినట్లు, ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ ను విధించినట్లు పోలీసు శాఖ వారు బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్యము ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

## పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (నిజం చెపుతాం)పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు.పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్-2023 అమలు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు సరస్వతి శిశు మందిర్ స్కూల్, హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రం నందు పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు . విద్యార్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు.బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాలలో 6853 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు, ఈ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు .పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్ష






కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఎస్పి కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 21: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మామునూరు బెటాలియన్ సమీపంలోని ఫైరింగ్ రేంజ్‌లో జయశంకర్ జిల్లాలోని పోలీసు అధికారులు, ఈ ఏడాదికి సంబంధించిన ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ సాధనలో ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పిస్టల్‌తో, ఏకె 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, వివిధ ఆటోమేటిక్ వెపన్లతో ఫైరింగ్ సాధన చేశారు. పోలీసు అధికారులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంచుకోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పోలీసులు విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. ఫైరింగ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మంచి మెలకువలు నేర్చుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమైనవన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజల మాన, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, డి.ఎస్.పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి




- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (నిజం చెపుతాం)శుక్రవారం ఉదయం 9.30 నుండి వనపర్తి జిల్లాలోని 36 కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పోలీస్ బందోబస్తు, ప్రాథమిక తాత్కాలిక వైద్య కేంద్రం, విద్యార్థులకు తాగు నీరు వంటి మౌలిక ఏర్పాట్లను పరిశీలించారు.ప్రశ్నా పత్రాలు తెరిచే సూపరింటెండెంట్ హాల్లో సి.సి. కెమెరా ఏర్పాటు చేశారా లేదా అని పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్ లతో సహా పరీక్ష కేంద్రంలో ఏ ఒక్కరికీ సెల్ ఫోన్ లోపలికి తీసుకువచ్చే అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా సరే సెల్ ఫోన్ పరీక్ష కేంద్రం బయటనే ఉంచి రావాల్సి ఉంటుందని తెలియజేశారు.వనపర్తి జిల్లాలో 36 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 6853 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా మొదటి రోజు 6842 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 11మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి తెలిపారు. డి. ఈ. ఒ మొహమ్మద్ అబ్దుల్ గని, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి కలక్టర్ వెంట ఉన్నారు.



## కలెక్టర్ ఆదర్శ్ సురభి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోళ్ల వెంకటేష్



- కోళ్ల వెంకటేష్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (నిజం చెపుతాం)నేడు వనపర్తి కలెక్టర్ ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పుట్టినరోజు సందర్భంగా నేడు కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన కోళ్ల వెంకటేష్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వీధి కుక్కల బారి నుండి చిన్నపిల్లలను,ప్రజలను కాపాడండి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (నిజం చెపుతాం)వనపర్తి లో వీధి వీధికి 30 నుండి 50 వరకు కుక్కలు సంచరిస్తూ చిన్న పిల్లల వెంట పడుతూ వారిని కరుస్తున్నాయని, అలాగే పాదాచారులు అయిన మహిళలపై టూ వీలర్స్ పై వెళ్లే పురుషులపై దాడి చేస్తున్నాయని, వీధి కుక్కలు ఎక్కువైనా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, కుంటి సాకులు చెప్తుతూ అధికారులు కాలం వెళ్లిపుచ్చుతున్నారని. అలాగే కోతులు వందలుగా, మందలుగా తిరుగుతూ ఇంట్లోకి వచ్చి మహిళలపై దాడి చేస్తున్నాయని, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కమీషనర్ ను, సానిటరీ ఇన్స్పెక్టర్ ను ప్రశ్నించిన ఐక్యవేదిక . గతంలో యాంటీ బర్త్ కేర్ సెంటర్ ఏర్పాటు చేసి కుక్కలను అక్కడికి తరలించే వారిని , దానికై మున్సిపాలిటీ నుండి కోటి రూపాయల నిధులు కేటాయించారని అది వృధాగా ఉండని కనుక వెంటనే దాన్ని వినియోగంలోకి తెచ్చి కుక్కల్ని పట్టి అక్కడ సంరక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ సంఘం నాయకులు గౌనికడి యాదయ్య, బీ.ఎస్.పి టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్. పి టీసీ, ఎమ్. పి. టీసీ. సర్పంచ్ ఎన్నికలు ప్రకటించాలి.

- శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ. నాగర్ కర్నూల్. జిల్లా. అధ్యక్షులు. దాసరి నిరంజన్ యాదవ్.



రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే జెడ్. పి. టీసీ., ఎమ్. పి. టీసీ,. సర్పంచ్ ఎన్నికలు చేపట్టాలని శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ. నాగర్ కర్నూల్. జిల్లా అధ్యక్షులు, దాసరి నిరంజన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుచు సంవత్సరం నుండి గ్రామాల్లో అభివృద్ధి పనులు వెనుకబడి పోయాయి. అధిక ఎండల కారణంగా గ్రామాలలో తాగునీటీ సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు మరియు తండాలలో తాగు నీరు లేక వ్యవసాయబోరుబావుల వద్దకు వెళ్లిన నీరు అందడము లేదు మిషన్ భగీరథ నుండి వచ్చే నీరు ప్రతి రోజు ప్రజలకు అందించాలి రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వారికి. నీరు పేదలకు భూపంపిణి చేయాలి మరియు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికీ ఇవ్వాలి. వృద్దులు. వితంతులకు రూపాయలు 4000 పింఛన్ ఇవ్వాలి. యువతకు ఉపాధి లేక చాలా ఇబ్బందులకు గురిగుచున్నారు కనుక రాజీవ్ యువ వికాసం పథకం ఆన్ లైన్ దరఖాస్తు లకే పరిమితం కాకుండా అభివృద్ధి ఆలస్యం కాకుండ రెండు నెలల లోపే రాజీవ్ యువ వికాస పథకం ప్రతి లబ్దిదారునికి అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికి విద్య, వైద్యం. అందించాలని కోరారు.

## కలెక్టర్ ఆదర్శ్ సురభి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోళ్ల వెంకటేష్



### - కోళ్ల వెంకటేష్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (నిజం చెపుతాం)నేడు వనపర్తి కలెక్టర్ ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పుట్టినరోజు సందర్భంగా నేడు కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన కోళ్ల వెంకటేష్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



తల్లాడ మార్చ్ 21 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం ముద్దునూరు ప్రైమరీ స్కూలును ప రి శీ లిం చి న ట ు వం టి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న ఏసు అదే విధంగా ఈరోజు స్కూల్ పిల్లలతో కొన్ని ముఖ్యమైన విషయాలు గురించి చెప్పడం జరిగినది చిన్నపిల్లల పట్ల టీచర్స్ ఎలా ఉండాలి టీచర్స్ పట్ల పిల్లలు ఎలా ఉండాలి అనేదానిపై చెప్పడం జరిగింది ఎండాకాలం చేత పిల్లలకు టయానికి భోజన సదుపాయాలు కల్పించాలి మంచినీరు కూడా అదేవిధంగా చూడాలి పిల్లల పట్ల ఎండాకాలంచే వారి ఆరోగ్య విషయం తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా తల్లిదండ్రులకు టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ పెట్టి చెప్పవ లెను భోజన విషయం కూడా ఎండాకాలం చేత మంచి ఆహారాన్ని అందించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అదే విధంగా మధ్యాహ్నం టైం పిల్లలను టయానికి పంపించే విధంగా టీచర్స్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఇలా కొన్ని మంచి విషయాలపై చర్చించినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్

## నాగుల నరేష్ జ్ఞాపకార్థం శ్రీ విద్యాభ్యాస పాఠశాల విద్యార్థులకు సహ పంక్తి భోజనాలు

### - సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: రైల్వే స్టేషన్ పద్మ గూడెం బీసీ కాలనీ వాసి నాగుల నరేష్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి జ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పూర్వ బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు సహ పంక్తి భోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ విద్యాభ్యాస పాఠశాల నిర్వాహకులు బి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన భర్త జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల నాగుల జ్యోతిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నరేష్ కుటుంబ సభ్యులు మరియు పాఠశాల సిబ్బంది సుహాసిని దేవి స్వాతి, చంద్రకళ, సుజాత, రాధ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో తొలిసారిగా లీగల్ మెటియోరాలజీ

# జాతీయ స్థాయి ప్రత్యేక తరగతులు..

### - డాక్టర్ హరిప్రియ రెడ్డి జాతీయ సీసీఐ సభ్యురాలు





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (నిజం చెపుతాం)భారతదేశంలో తొలిసారిగా లీగల్ మెటియోరాలజీ జాతీయ స్థాయి ప్రత్యేక కోర్సును జార ండ్ రాష్ట్రంలోని రాంచీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లీగల్ మెటియోరాలజీలో 2 రోజుల పాటు నిర్వహించారు. నిధి ఖరే జీ ఐఏఎస్ వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి శ్రీ అనుపమ్ మిశ్రా జీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ జీ, ఐ ఐ ఎల్ ఎమ్ డైరెక్టర్, సీసీఐ జాతీయ పోషకుడు డాక్టర్ అనంత్ శర్మ జీ,మన జాతీయ అధ్యక్షురాలు ప్రీతి పాండ్య జీ డాక్టర్ అరుణ్ జీ, మన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సెల్వరాజ్ మరియు ఐ ఐ ఎల్ ఎమ్ యొక్క గౌరవనీయ అధ్యాపకులు మరియు వివిధ వినియోగదారుల సంస్థల నుండి సహ-పాల్గొనేవారికి ప్రత్యేక అభినందనలు. పెట్రోల్ పంపుల వద్ద ఖచ్చితమైన కొలతల యొక్క వాయిస్-ఆధారిత ప్రకటనలను అమలు చేయడానికి సిఫార్సుతో పాటు లీగల్ మెట్రాలజీ చట్టాలు మరియు కొత్త నిబంధనలపై రాష్ట్ర స్థాయి శిక్షణను అందించాలని వినయంగా అభ్యర్థించింది.లీగల్ మెట్రాలజీ చట్టాలు మరియు తాజా నిబంధనలకు అనుగుణంగా ఉ ండటం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇవి హాల్ మార్క్, అగ్‌మార్క్, ఐ ఎస్ ఐ మరియు రోజువారీ జీవితంలో ఉ పయోగించే ఇతర ప్రమాణాల బరువులు మరియు కొలతలతో ఉత్పత్తి ధర మరియు ప్రజా సంక్షేమాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి.అందువల్ల లీగల్ మెట్రాలజీ చట్టాలు మరియు కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధనలపై సంబంధిత వినియోగదారులందరికీ సమగ్ర రాష్ట్ర స్థాయి శిక్షణను నిర్వహించడం.ఆభరణాల దుకాణాలలో వాటి ధర, క్యారెట్ స్వచ్ఛత మరియు హాల్ మార్క్ నాణ్యతకు సంబంధించి ఉ త్పత్తుల బరువు మరియు స్వచ్ఛతకు సంబంధించి రియల్-టైమ్‌లో పంపిణీ చేయబడిన ఇంధనం యొక్క ఖచ్చితమైన కొలత గురించి వినియోగదారులకు తెలియజేయడానికి పెట్రోల్ పంపులు.కస్టమర్ విశ్వాసాన్ని పెంచుతుందివాణిజ్య పద్ధతుల్లో పారదర్శకతను నిర్ధారిస్తుంది వినియోగదారుల హక్కులను కాపాడుతుందిఖచ్చితమైన మెట్రాలజీ పద్ధతులను ఆధునిక వాయిస్ ఆధారిత ప్రకటన సాంకేతికతతో అనుసంధానించడం ద్వారా, ప్రజల విశ్వాసాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది మరియు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడుతుంది.లీగల్ మెటియోరాలజీపై ప్రత్యేక కోర్సు గురించి ఐఐఎల్ఎం డైరెక్టర్ డాక్టర్ రాజేశ్వర్ కు ధన్యవాదాలు, మన జాతీయ కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ చైర్మన్ అనంత శర్మ ప్రత్యేక ధన్యవాదాలు.

## దేశ రక్షణకు భగత్ సింగ్ స్ఫూర్తితో మరో స్వాతంత్రోద్యమం




భద్రాచలం 21 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:మతోన్మాదుల నుండి కార్పొరేట్ శక్తుల నుండి ఈ దేశ రక్షణకు మరో స్వాతంత్ర పోరాటం నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలు భద్రాచలం పట్టణంలో 1వ వార్డు 19వ వార్డు 20 వార్డుల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ లు దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే ఉ రితాలను ముద్దాడిన యువకుశోరాలని వారి త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని అన్నారు. అసమానతలు లేని, దోపిడీ లేని స్వతంత్ర భారతం కావాలని భగత్ సింగ్ కోరుకున్నారని అది సోషలిస్టు విధానంలోనే సాధ్యమని భగత్ సింగ్ గట్టిగా విశ్వసించారని అన్నారు. భగత్ సింగ్ లోని శాస్త్రీయ దృక్పథం నేటి సమాజానికి అవసరమని అన్నారు. తెల్ల దొరలో పోయి నల్ల ధరలు వచ్చారని పరిస్థితులలో నేడు ఏ మార్పు లేదని పాలకులు కార్పొరేట్ శక్తులకు దోశ పెడుతూ ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. నేడు దేశంలో మతాన్ని రాజ్యంతో విడదీయలేనంతగా కలిపేసి మత ప్రాతికిన రాజకీయ సమీకరణకు పాల్పడుతున్న పరిస్థితుల్లో భగత్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో మత చాందసవాదుల నుండి, కార్పొరేట్ శక్తుల నుండి ఈ దేశ రక్షణకు మరో స్వాతంత్ర ఉద్యమం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు డి రాఘవయ్య, భూపేంద్ర, శాఖ కార్యదర్శులు ఆది,డి రామకృష్ణ ,జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోటి దాటిన వాహనాల పార్కింగ్‌హావేలం పాట

### - రికార్డు ధరలో దక్కించుకున్న భూక్యా రంగా.





భద్రాచలం మార్చి 21 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:భద్రాచలంగ్రామపంచాయతీకి సంబంధించినహావాహనం పార్కింగ్ ఫీజు, గోదావరి రేవు పాట, కొత్త మార్కెట్ లోని మంగళవారం సంత ఆసీలు, చచ్చు రోడ్ షాప్ నెంబర్1,2, పిల్లల పార్కు షాప్ నెంబర్ 2కి 2025-26 ఆర్థిక సంవత్సరం గానుభద్రాచలం గ్రామపంచాయతీలో శు క్రవారంబహిరంగవేలంనిర్వహించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా వేలంలో వాహనాల పార్కింగ్‌హాఆశీలు కోటి రూపాయల మార్క్ దాటడంతోహా భద్రాచలంలో వేలం పాట చర్చనీయంశంగా మారింది. గత సంవత్సరం 98 లక్షలకి వెళ్లిన ఆశిలు ఈ సంవత్సరం 1కోటి 20 లక్షలకు భద్రాచలంకి చెందిన భూక్యా రంగాహావేలంలో పాల్గొని వాహనాల పార్కింగ్ ఆశీలు ని దక్కించుకున్నారు. కొత్త మార్కెట్ మంగళవారం సంత ఆశీలు ని 3,80,000/-హా భూక్య రంజిత్ పాడుకొన్నారు. కోర్స చినబాబు దొర ఫెర్రీ 27,25,000, కుప్ప గిరిబాబు, చర్చి రోడ్ షాప్ 1-హా1,45,200, కుప్ప గిరిబాబు చర్చి రోడ్ షాప్ 2-హా1,32000 లక్షలు, రాజనేని మధు చిల్డ్రన్ పార్క్ షాప్ 1, 90,200 రూపాయలకు వేలంలో పాల్గొని దక్కించుకున్నారు.

## ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం



కరకగూడెం, మార్చి 21(నిజం న్యూస్): మండలంలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఉదయాన్న 9:30లోపు చేరుకోని హాల్ టికెట్, ఇతర అవసరమైన వస్తువులను వెంట తెచ్చుకున్నారు.వారి వెంట ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వచ్చి పిల్లలకు ధైర్యం చెప్పారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. పరీక్షా కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అక్కడ 144 సెక్షన్ అమలులో ఉంటుందని కరకగూడెం ఎస్సై రాజేందర్ పేర్కొన్నారు.అలాగే భట్టుపల్లి పాఠశాలకు చెందిన ఓ ఇద్దరు విద్యార్థినీలు పరీక్షా కేంద్రంకు మండల కేంద్రం నుండి కాలినడకన వెళ్తుంటే అటువైపుగా వెళ్తున్న ఎస్సై రాజేందర్ వారిని తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని ఆలస్యం అవ్వకుండా పరీక్షా కేంద్రం వరకు తీసుకెళ్లారు. కాగా కరకగూడెం జెడ్పీ పాఠశాల పరీక్షా కేంద్రం నందు 5 పాఠశాలలకు చెందిన 129 మంది విద్యార్థులకు గాను 128 మంది పరీక్షకు హాజరైనట్లు పరీక్ష కేంద్రం సీఎస్ రామిరెడ్డి తెలిపారు.ఫ్లయింగ్ స్కాడ్ సైతం పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు వివరించారు. పరీక్షా కేంద్రానికి డీఓగా రాంగోపాల్ విధులు నిర్వహించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రపంచ కవితా దినోత్సవం వరల్డ్ పోయెట్రీ డే వేడుకలు




భద్రాచలం మార్చి 21 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచపట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం ప్రపంచ కవిత దినోత్సవం వరల్డ్ పోయెట్రీ డే వేడుకలను కళాశాల ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ%ా% ఆంగ్లభాషను నేర్చుకోవడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. అనంతరం విద్యార్థులు కవితల ద్వారా సామాజిక వికాసానికి ఇంగ్లీష్ కవులు చేసిన సేవలను కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపన్యాసాల ద్వారా వివరించారు. ఇందులో భాగంగా రేష్మ జీవన్ కుమార్ ఒక పి పి టి ద్వారా షేక్స్పియర్ జీవిత చరిత్రను వివరించారు. మరొక విద్యార్థి అర్జున్ ప్రపంచ కవితా దినోత్సవ ప్రాముఖ్యతను ఇంగ్లీషులో వివరించాడు. సునంద ఇంగ్లీష్ కవుల జీవిత చరిత్రలను, వారి కవిత్వాల విశిష్టతను తెలియజేసింది. హర్షిణి, లోహిత మొదలైన విద్యార్థినులు ప్రముఖ ఇంగ్లీష్ కవులు షేక్స్పియర్, రవీంద్రనాథ్ ఠాగూర్, ఇలియట్, ఆర్ కె నారాయణన్, డికెన్సన్, సరోజినీ నాయుడు వంటి వారి కవితలను రాగయుక్తంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ విభాగ అధిపతులు లీలా సౌమ్య, భాను ప్రవీణ్ ఆంగ్ల కవితా సంపుటిని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ చే ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంగ్లీష్ విభాగం వారు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. మాధవి, డాక్టర్ టి. అరుణకుమారి, డాక్టర్ కామేశ్వరరావు, రమేష్, పారెల్లి శ్రీనివాస్, విమల, దీపిక, మాధవి, కావ్య మొదలైన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# మూగ జీవులకు దాహార్తిని తీర్చేందుకు తొట్ల ఏర్పాటు

**- కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్మార్చ్ 21(నిజం చెపుతాము) వేసవిలో మూగ జీవులకు దాహార్తిని తీర్చేందుకు తొట్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మూగ జీవుల కోసం తొట్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. మనుషులతో సమానంగా మూగ జీవులను ప్రేమించాలన్నారు. శుక్రవారం ఉప్పల్ డివిజన్ లోని కూర గాయల మార్కెట్, తదితర ప్రాంతాల్లో మూగ జీవులకు దాహార్తిని తీర్చేందుకు తొట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెటరినరీ డాక్టర్ రంజిత్ డాక్టర్ శ్రీనివాస్ రావు వెటరినరీ ఆఫీసర్ ,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, తుమ్మల రాజేందర్ రెడ్డి,పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, మార్చి 21 ( నిజం చెబుతా0)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించి శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు అసెంబ్లీ చాంబర్ లో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ , రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోరంపేట కృష్ణ ముదిరాజ్ , విశ్వకర్మ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లాల్కోట వెంకటాచారి , విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి తదితరులు ఘనంగా సీఎంను సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహా ఆవిష్కరణ ప్రోటోకాల్ గురించి స్పీకర్ కి పిర్యాదు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 21 ( నిజం చెబుతాం ) ఉప్పల్ లోని క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ విషయం గురించి స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కలసి చర్యలు తీసుకోవాలని కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సానుకూలంగా స్పందించిన స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా రేఖ నియామకం పట్ల హర్షం



తుంగతుర్తి మార్చ్ 21 నిజం చెపుతాం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అడివెంల గ్రామానికి చెందిన డాక్టర్ బోయలపల్లి రేఖ నియమితులయ్యారు. గురువారం రాత్రి హైదరాబాద్ లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగిలి సునీతారావు నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రేఖ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ మరియు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీనితో తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మేధావులు హర్షం వ్యక్తం చేశారు

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి నామకరణం చేయాలి

**- సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షుడు పంజాల శ్రవణ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ మార్చి 21 (నిజం చెబుతాం శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న సేన ఆధ్వర్యంలో చలో జనగామ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి జనగామ కు బయలుదేరిన పాపన్న సేన సభ్యులు సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఐఏఎస్ చిరంజీవి నిర్ధం భాస్కర్ గౌడ్ మదన్ గౌడ్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ గజ్జెల సత్యరాజ్ గౌడ్ భూత్కూరి నవీన్ గౌడ్ సాయి గౌడ్ మీనాపల్లి సురేష్ బందారం రాజుగౌడ్ బతినీలత నితీష్ బాబు మెట్టు రంజిత్ గౌడ్ , జనగాం కలెక్టరేట్ వద్ద దీక్ష నిర్వహించిన అంబాల నారాయణ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ మల్లేష్ గౌడ్. ఏప్రిల్ రెండో తారీకు లోపల జనగాం జిల్లాకు సర్దార్ పాపన్న పేరు రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టాలి లేని పక్షాన పెద్ద ఆందోళన చేసి ఢిల్లీకి బయలుదేరి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ గురించి తెలియజేస్తాము అని హెచ్చరించిన తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ బహుజన సంఘాలు.



# అంగన్వాడి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఐ ధనుంజయ నాయుడు డిమాండ్**

నెరేడుచెర్ల మార్చి 21 నిజం చెపుతాం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ మరియు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డి లింగ నాయక్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో అంగన్వాడి ఆశా వర్కర్ల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్, విఆర్ఎస్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి అనేక సమస్యలతో నానా అవస్థలకు గురవుతున్నారని, తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న అంగన్వాడి ఆశలన్ని ఒక్కొక్కటిగా ఆవిరి అవుతున్నాయని, విద్యా విధానంలో కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నడవడం బాధాకరమని ఆయన అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఐసిడిఎస్ పథకాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగంగానే జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పీఎం శ్రీ పథకాన్ని రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలలో శ్రీకారం చుట్టిందని, మొబైల్ అంగన్వాడి పేరుతో కొత్త విధానాన్ని తెస్తుందని దీనివల్ల స్లమ్ ఏరియాలో ఉన్న పేద పిల్లలకు అంగన్వాడి సేవలకు దూరం అవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వారికి రావాల్సిన 10 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేదనం 18 వేల తో పాటు టార్గెట్ లాంటి సమస్యలపై ఉద్యమాలు చేస్తున్నారని దీనితో రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి పరిష్కారానికి ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి ఆ ప్రతిపాదన ఆధారంగా చర్యలు తీసుకుంటామని



ప్రకటించినప్పటికీ ఆశా వర్కర్లకు వేతనాలుపెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన విషయాలను మరచిపోరాదని ఆయన హితవు పలిక్యారూ.

# డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

**- చిలుకూరు పిఎస్ పరిధి**

కోదాడ, చిలుకూరు. మార్చి 21 (నిజం చెపుతాం)ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు చిలుకూరు ఎస్సై రాంబాబు మండల కేంద్రంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులు, అన్ లైన్ బెట్టింగ్ లపై పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఎస్సై రాంబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, ఆన్ లైన్ బెట్టింగ్, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930లి టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపుల పై లి100లికు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఆడపిల్లలు మహిళలు ఆకతాయిలా వేధింపులకు గురైనట్లయితే షీ టీం నెంబర్ 8712686056 ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనలిపాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు చిలుకూరు మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నర్సిరెడ్డి, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జ్యోతీ, కోదాడ షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కళాబృందం ఇంచార్జ్







యల్లయ్య, గోపయ్య,చారి, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలోగోమాత పూజ

హుజూర్ నగర్ మార్చి 21 నిజం చెపుతాం న్యూస్తీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును,శుక్రవారం సందర్భంగాలి ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది, తదుపరి శ్రీ గోదా వేణుగోపాల భజన మండలి వారిచే భజన కార్యక్రమం జరిగినది. గోపూజ కు సహకరించిన భక్తులుమంచాల శ్రీధర్ ధర్మపత్ని కవిత దంపతులు, గోపగాని యాదగిరి ధర్మపత్ని మాధవి లత దంపతులు, ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ



లక్ష్మణరావు, మరియు యరగాని గోపాలం. గురు స్వామి. వినోద్. వీరబాబు. యలమంచమ్మ. అనసూర్యమ్మ. అనిత. యశోద. అశ్వినిఆలయ సిబ్బందిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

గరిడేపల్లి మార్చి 21( నిజం చెపుతాం)మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ తెలిపారు. శుక్రవారం నుండి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయని, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 8 పాఠశాల నుంచి 235 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. వీరి కోసం మండల వ్యాప్తంగా రెండు సెంటర్లో ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ లు, ఇద్దరు సెట్టింగ్ స్క్వాడ్ లు, ఇద్దరు చీఫ్ సూపర్డెంట్స్, ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు ఇన్విజిలేటర్లు 13 మంది, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాలులోకి అనుమతించారు. స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో, డిప్యూటీ ఎమ్మార్వో, ఎస్ఐ, ఎంపీడీవో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

# రెడ్లకుంట్ల గ్రామం నందు ఉచిత పశు వైద్య శిబిరం

కోదాడ రూరల్, మార్చి 21 (నిజం చెపుతాం) కోదాడ మండలం రెడ్లకుంట్ల గ్రామంల నందు వ్యవసాయ మార్కెట్ శాఖ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసినటువంటి ఉచిత పశు వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథిగా వెటర్నరీ డాక్టర్. శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ బషీర్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ మాట్లాడుతూ.. పాడి పశువుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఉచిత పశువైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అలాగే కోదాడ వ్యవసాయ మార్కెట్ పశువుల సంత అభివృద్ధి కొరకు ముందుకు నడిపించడానికి గురువారం మరియు ఆదివారం సంతను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. దీనిని ప్రతి ఒక్క నియోజకవర్గ పాడిపశువు



రైతులందరూ వినియోగించుకోవాలని ఆకర్షించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పారావు లీల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనకాల నాగేశ్వరావు, మల్లెల పుల్లయ్య బిక్షం, మార్కెట్ డైరెక్టర్ కొనుగుంట్ల శ్రీనివాసరావు, సెక్రటరీ రాహుల్ సాబ్, మల్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాసరావు, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మావోల ఘాతుకానికి.. యువకుడు బలి..

చర్ల మార్చి 21 (నిజం న్యూస్ ) ఉమ్మడి ఖమ్మం బ్యూరో. మావోయిస్టుల ఘాతుకానికి యువకుడు బలి అయ్యాడు ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామ సమీపంలోని ముత్యం ధార జలపాతం సమీపంలో మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి వ్యక్తికి రెండు కాళ్లు నుజ్జు అయిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి అనే యువకుడి అతనితోపాటు మరికొందరు వెదురు బొంగుల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన జరిగింది. కృష్ణమూర్తి రెండు కాళ్లు నుజ్జు నుజ్జు రావడంతో అతనిని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అతని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించారు



# మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజ్

## - పట్టించుకోని అధికారులు




వంగూర్ మార్చ్ 21 (నిజం చెపుతాం)నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం చౌదర్పల్లి గ్రామంలో గత కొంతకాలంగా గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ లీకేజీ వల్ల గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామ ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు తాగడం వల్ల అనేక రోగాలకు గురవుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున వెంటనే గ్రామ సెక్రెటరీ ,అధికారులు చొరవ తీసుకొని గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# భార్యను దారుణంగా గొడ్డలితో నరికి చంపిన కసాయి భర్త



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 21 సంసార బాధ్యతలు పట్టించుకోకుండా జులాయిగా తిరుగుతూ భార్యను మద్యం డబ్బుల కోసం ప్రతినిత్యం ఇబ్బంది పెడుతున్న ఓ భర్త తాగడానికి డబ్బులు ఇవ్వకపోయేసరికి అతి దారుణంగా భార్యను గొడ్డలితో నరికి చంపిన ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఫరుఖ్ నగర్ మండలం అయ్యావారిపల్లి గ్రామంలో రాత్రి చోటుచేసుకుంది. షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల పరుశురాములు తన భార్య జానమ్మను రాత్రి గొడ్డలితో గొంతు పైన వేటువేశాడు. సంసార బాధ్యతలు పట్టించుకోకుండా జులాయిగా తిరుగుతూ మద్యం డబ్బుల కోసం డిమాండు చేయగా ఆమె ఇవ్వలేద భార్య జానమ్మను కోపంతో రాత్రి హతమార్చినట్టు చెప్పారు.మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించినట్లు తెలిపారు. భర్త పరుశురాములును పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి..

# మిషన్ భగీరథ నీటి సంపు నిర్మాణానికి భూమి పూజ

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి..




మాడ్గుల మార్చి 21 (నిజం చెవుతాం):మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులనుండి 5 లక్షల రూపాయలతో మంజూరైన 10వేల లీటర్ల మిషన్ భగీరథ త్రాగినీటి సంపు నిర్మాణానికి ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,తాజా మాజీ ఎంపీటీసీ బట్టు కిషన్ రెడ్డి గ్రామస్తులు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మిషన్ భగీరథ త్రాగునీటి సంపు నిర్మాణంతో రాజీవ్ నగర్ తండా,బంజారా హిల్స్ కాలనీకి త్రాగునీటి సమస్య తీరనున్నట్టు ఆయన చెప్పారు.మరో 3లక్షల రూపాయలతో వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడడానికి ఎమ్మెల్యే నిధుల నుండి కసిరెడ్డి నారాయణరెడ్డి కొలుకులపల్లి గ్రామానికి కేటాయించినట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కసిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, మిషన్ భగీరథ నీటి సరఫరా సహాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంట దిగుబడి లేక రైతు ఆత్మహత్య



తలమడుగు మర్చి 21( నిజం చెపుతాం ): తలమడుగు మండలం సుంకిడి గ్రామానికి చెందిన కుమ్మరి లింగన్న (48) మనస్థాపనికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తలమడుగు ఎస్సై అంజమ్మ తెలిపారు. పోలీస్లు తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి లింగన్న తనకున్న నాలుగు ఎకరాలలో పత్తి పంట సాగు చేశాడు అయితే ఈ సంవత్సరం వర్షబావ పరిస్థితిల కారణం గా అనుకున్న విధంగా పంట దిగుబడి రాలేదు పంటకు పెట్టిన పెట్టుబడి తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం తన పంట పొలం లోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడు కీ భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు భార్య లక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నట్లు ఎస్సై అంజమ్మ తెలిపారు

# మత్స్యకారులకు నిధులు వెంటనే విడుదల చేయండి

## - షాద్ నగర్ తాలుకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంగ వెంకటేష్, యువత అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ డిమాండు

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 21 మత్స్యకారుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపు లేకపోవడానికి నిరసిస్తూ.. శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారుల రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం షాద్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని పలువురు ముదీరాజ్ సంఘం నాయకులను, మత్స్యకారులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా షాద్ నగర్ తాలుకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంగ వెంకటేష్, యువత అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మలు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులను కేటాయించకపోవడం బాధాకరం అన్నారు. గత ఏడాది కేటాయించిన నిధులలో ఇప్పటివరకు 50 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేశారు. మత్స్యకారులను ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని ఆయన పేర్కొన్నారు. ముదిరాజ్ లను బీసీ డీ నుండి ఏ లోకి చేర్చాలి అని.. వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపల వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న ముదిరాజులను విస్మరిస్తే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఏవిఎం శ్రీధర్ వర్మ హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో అరెస్ట్ అయిన పలువురు ముదిరాజులను ఆ సంఘం రాష్ట్ర నాయకులు అందే బాబయ్య, పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తాలుకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంగ వెంకటేష్, గౌరవ అధ్యక్షుడు కానుగు అనంతయ్య, గౌరవ సభ్యులు అందెపైలయ్య, నియోజకవర్గ యువత అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ, ఉపాధ్యక్షులు అశోక్, జాయింట్ సెక్రెటరీ గడ్డమీద రమేష్, ట్రెజరరీ కొండే యాదయ్య, సభ్యులు పిట్టల అంజయ్య, కానుగు జంగయ్య తదితరులు పాల్గొన్నారు..



# మీడియా పాలసీని ప్రకటించాలి పురుషోత్తం నారగౌని

- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక.
- పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి.
- తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 21 (నిజం చెపుతాం)మంచిర్యాల, మార్చి 21 :ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు మరియు ఛానల్ సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టు ల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అవునూరి సంపత్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె .సురేష్ పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కమిటీ : జిల్లా అధ్యక్షుడిగా యు.రాజు పటేల్, ప్రధాన కార్యదర్శిగా కె.అరుణ్ కుమార్, కోశాధికారిగా ఎం.మనోజ్, ఉపాధ్యక్షులుగా బి.రాజశేఖర్, ఆర్.అరుణ్ కుమార్, కే. సారయ్య, బి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా టి. శ్రీనివాస్ ఎం వినోద్ ఏ సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాము, సూర్యనారాయణ, వెంకటేష్, లక్ష్మణ్, ఈసీ మెంబర్లుగా బి. వెంకటేష్, బి. రవీందర్, రాజేశ్వరరావు, షంషీద్, సతీష్ లు ఎన్నికయ్యారు.



# పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు

నిర్మల్ జిల్లా బ్యూరో, మార్చి 21(నిజం చెపుతాం)గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ రూరల్ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామంలో రూ. 20 లక్షలు, లక్ష్మణచందా మండలం వడ్యాల్ గ్రామంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓడ్నాలా రాజేశ్వర్ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ ,రత్నాపూర్ కాండ్లి మాజీ సర్పంచ్ కొండ్రు రాంరెడ్డి ,మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి ,మాజీ జెడ్పీటీసీ లు ఓసా రాజేశ్వర్ ,నారా గౌడ్ ,మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి ,గంగాధర్ గౌడ్ ,భీమన్న ,తునికి నారాయణ ,మేకల రాజేందర్ ,మాజీ సింగల్ విండో చైర్మన్ పోతారెడ్డి పాల్గొన్నారు.





# గ్రామల అభివృద్ధి కొరకు చిత్తశుద్ధి తో ముందుకు

తలమడుగు మర్చి 21 ( నిజం చెపుతాం) : శుక్రవారం తలమడుగు మండలము సాయి లింగి గ్రామములో ఎస్సీ సబ్ ప్లాన్ మరియు ఈజీయస్ స్కీం లో మంజూరు అయిన 8,60,000 రూపాయల విలువ గల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు తలమడుగు మండలం మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ప్రారంభించడం జరిగింది గోక గణేష్ రెడ్డి మాట్లాడుతు గ్రామల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధి తో ముందుకు వెళ్తుందని తలమడుగు మండలానికి ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద మరియు ఈజీఎస్ స్కీములలో కలిపి మూడు కోట్ల రూపాయల సిసి రోడ్డు పనులు మంజూరు చేసిన మంత్రి సీతక్క కు మరియు బోథ్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్కు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేసినారు అదేవిధంగా లాల్గడ్ లక్ష్మీపూర్ గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించరు ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్ మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ నాయకులు గంగారం మహాజన్ మోహన్ విట్టల్ రామన్న రావుల నారాయణ తదితరులు



# రోడ్డు పనులకు భూమి పూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21 (నిజం చెప్పుతాం)నేడు ఇచ్చోడ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద ఎన్నారై ఈజిఎస్ నిధుల నుంచి 14 లక్షల రూపాయలతో మెయిన్ రోడ్ నుండి అయ్యప్ప ఆలయం వద్దకు కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని శాలువాతో సన్మానించారు ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 8 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఆయన వెంట మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి ఇచ్చోడ వ్యవసాయ శాఖ అధ్యక్షులు సత్యవతి కోటేష్ వాయిస్ ఎంపీపీ జలైజాకు బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతా రెడ్డి మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా యువజన మండల అధ్యక్షులు క్రాంతి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ కాంత్ ప్రవీణ్, బూతి లక్ష్మణ్, గణేష్ ,కోటేశ్, చొలె ప్రభాకర్,



# పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చ్ 21 ( నిజం చెవుతాం)గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు నిర్మల్ రూరల్ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామంలో రూ. 20 లక్షలు, లక్ష్మణచందా మండలం వడ్యాల్ గ్రామంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓడ్నాలా రాజేశ్వర్ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ ,రత్నాపూర్ కాండ్లి మాజీ సర్పంచ్ కొండ్రు రాంరెడ్డి ,మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి ,మాజీ జెడ్పీటీసీ లు ఓసా రాజేశ్వర్ ,నారా గౌడ్ ,మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి ,గంగాధర్ గౌడ్ ,భీమన్న ,తునికి నారాయణ ,మేకల రాజేందర్ , కిరణ్ ఠాగూర్ ,మాజీ సింగల్ విండో చైర్మన్ పోతారెడ్డి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక

- జాతీయ ఉపాధి హామీ పథకంలో కథానాయిక, కథానాయకులు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు.
- డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి.



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 21,(నిజం చెపుతాం)జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా స్థానిక మండల కేంద్రంలో డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ గత పది రోజుల నుండి సోషల్ ఆడిట్ టీం వచ్చి మనకు అనేక రకాల సలహాలు సూచనలు ఇస్తూ మనకు తెలిపినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఉపాధి హామీ పథకం మన అందరిదీ, ఈ ఉపాధి హామీ పథకం లేకపోతే మీరు నడిచే రోడ్లు ఉన్నాయా? పెంచే చెట్లు ఉన్నాయా? పారే డ్రైనేజీలు ఉన్నాయా? ఇవన్నీ ఉపాధి హామీ పథకం పనిలో మూలమే. కాబట్టి ఈ ఆర్థిక సంవత్సరం 2023-24 లో మొత్తం కూలీ ఖర్చు 60100836/-కోట్ల రూపాయలు, మెటీరియల్ ఖర్చు 1580881/-లక్షల రూపాయలు, మొత్తం కలిపి 61681717/-కోట్ల రూపాయలు 385 రోజులకు ఖర్చు చేయడం జరిగింది. దీనిలో మొత్తం 10609 రూపాయల రికవరీ వచ్చినట్లు డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి తెలిపారు. 5609 రూపాయలు రికవరీ, 5000 రూపాయలు పెనాల్టీ వచ్చినట్టు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ధన దుర్వినియోగం ఒక రూపాయి కూడా జరగలేదు.